1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం డిసెంబర్ 06, 2024 www.navatelangana.com



పీడిత తాడిత ప్రజల హక్కులకై పోరాటాలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసెంపెల్లి బాబు

గాదగోని రాములు స్తూపంపై ఎర్ర జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-నర్సంపేట

సీపీఐ(ఎం) నాయకుడు గాదగోని రాములు ఆశయ సాధనకై పీడిత, తాడిత ప్రజల హక్కుల కోసం పోరాటాలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. గురువారం దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో గాదగోని రాములు 4వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు స్మారక స్తూపంపై ఎర్ర జెండా ఆవిష్కరించి బాబు మాట్లాడారు. సుదీర్ఘ కాలంపాటు రాములు ఎర్ర జెండా నీడన దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడినాడని కొనియాడారు. నేటి పాలకులు ప్రధానంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదంతో రెచ్చగొడుతూ ప్రజల నడుమ చీలికలు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యంగ మౌళిక సూత్రాలను తుంగలో తొక్కి ప్రజల మౌళిక సమస్యలను గాలికొదిలేసిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ ప్రజల ఆస్తులను కొంత మంది కుబేరులకు దోచిపెడుతుందని విమర్శించారు. ఆదానీ అంబానీ వంటి ఒక్క శాతం ఉన్న ధనికుల వద్ద నూటికి 60 శాతం సంపద పోకబడి ఉంటే నూటికి 50 శాతం ఉన్న దిగువ స్థాయి పేదల చేతుల్లో నూటికి మూడు రూపాయలు మాత్రమే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ సూచికలతో పత్రిక స్వేచ్ఛ ప్రజాస్వామ్యం, మత సామరస్యానికి విఘాతం కలిగించే కేంద్రం చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలన్నారు. ఎర్ర జెండా నాయకత్వంలో సమానత్వం కోసం పీడిత, తాడిత ప్రజల హక్కుల కోసం రాములు సాగించిన పోరాటాన్ని కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అక్కపెల్లి సుధాకర్, కొంగర నర్సింహాస్వామి, తాళ్లపెల్లి రవి, సీనియర్ నాయకులు పేరబోయిన సాయిలు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన రైతు కమిషన్ చైర్మన్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను గురువారం రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా పత్తి రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేసామని, త్వరలోనే పెట్టుబడి సాయం అందిస్తున్నారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని కలిసి మార్కెట్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. బస్తాలలో రైతులు తెచ్చిన పత్తిని సీసీఐ కొనుగోలు చేసే విధంగా చూడాలన్నారు. లూజు పత్తి మాత్రమే కొనుగోలు చేస్తామని సీసీఐ ప్రకటించినప్పటికీ రైతులకు సరైన అవగాహన లేకపోవడంతో మార్కెట్‌కు ఆనవాయితీ ప్రకారం గన్ని సంచులలోను పత్తిని తీసుకువస్తున్నారు. దీంతో సీసీఐ అధికారులు కొనుగోలు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు పత్తిని అమ్మడం వల్ల క్వింటాకు రూ.వెయ్యి నుండి రెండు వేల వరకు నష్టపోతున్నారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి పత్తి బస్తాలను సీసీఐద్వారా కొనుగోలు జరిగే విధంగా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రైతులు పత్తిని జన్నింగ్ మిల్లులలో అమ్మడం వల్ల నష్టపోతున్నారని, అలా కాకుండా మార్కెట్‌లో అమ్మకాలు జరిగే విధంగా చూడాలన్నారు. రైతులు, రైతు సంఘం సభ్యులు తెలిపిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కోదండ రెడ్డి హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు.

సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించాలి

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ, మండల జిల్లా స్థాయి సీఎం కప్-2024 పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ ఆదేశాల మేరకు గురువారం వ్యాయామ ఉపాధ్యాయులు, పీడీ లందరితో జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. డీవైఎస్ ఓ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను ఈనెల 7, 8వ తేదీలలో నిర్వహించవలసిందని, మండల స్థాయి సీఎం కప్ పోటీలను 10 నుండి 12 వరకు నిర్వహించడం జరుగుతుందని అలాగే జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు 16 నుంచి 21 వరకు నిర్వ హించడం జరుగుతుందని వివరించారు. అలాగే పోటీల నిర్వహణలో అవలంభించాల్సిన నియమ నిబంధనలను, పాటించవలసిన విధివిధానాలను వివరించారు. వరంగల్ జిల్లాలో వివిధ స్థాయిలో సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించడానికి తమ వంతు సహకారం అందించగలరని కోరారు. నియమ నిబంధనలకు, ఎంట్రీ ఫారంల యొక్క నమూనాను, నిర్వహించవలసిన క్రీడ అంశాల గురించిన వివరాలను తెలియజేశామన్నారు. ఈసమావేశంలో విజయకుమార్, వెంకన్న, రఘువీర్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణంతో రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లు

యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈసంపల్లి సంజీవ

ఈనెల 7న ఆటోల బంద్.. నిరసనలు, రాస్తారోకోలు..



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసంపల్లి సంజీవ అన్నారు. డిసెంబర్ 7న ఆటోల బంద్ వాల్ పోస్టర్ ను గురువారం వరంగల్ చౌరస్తా ఆటో అడ్డా వద్ద సంజీవ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో ఉన్న కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వలన కిరాయిలు రాక ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆటో డ్రైవర్లకు రూ. 12వేలు ఇవ్వాలని, ఒలా, ఉభార్ రఫీడో 2వీలర్‌లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. 50సంవత్సరాల వయసు నిండిన డ్రైవర్లకు పెన్షన్లు అందజేయాలన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 7న రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్ నిర్వహించి నిరసనలు, రాస్తారోకోలు చేపడుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మడికొండ బాబు, కలకోట్ల జయరాం ప్రతినిధులు పసునూరి బాబు, బొల్లం సంజీవ, హరిశ్చంద్రనాయక్, శంకర్, విజయ్, దేవ వేణు, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంధ సంస్థల సేవలు సమాజానికి ఉపయోగం

నవతెలంగాణ-నర్సంపేట



స్వచ్ఛంధ సంస్థల సేవలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతాయని మదర్స్ ల్యాండ్ హైస్కూల్ పాఠశాల చైర్మన్ పాశికంటి రమేష్ అన్నారు. గురువారం పాఠశాల ఆవరణంలో అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం నిర్వహి ంచారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్, పర్యావరణ పరిరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్, పిల్లలకు మొగ్రికి ఉచితంగా ట్రీట్‌మెంట్ ఇప్పించడం వంటి అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు ప్రజలను ఆలోచింపజేసి అవగాహన పెంపొందిస్తాయన్నారు. ఈసేవా కార్యక్రమాలను నిర్వహించడంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల కృషి అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరిగాని సుదర్శన్, బెజ్జంకి ప్రభాకర్, కోట డేవిడ్, మైస వసంత, ఎర్రబోయిన రాజశేఖర్, కాసుల రవి కుమార్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు కసరత్తు..

'యాప్'తో గుర్తింపు..

ఉమ్మడి వరంగల్‌లో 42 వేల ఇండ్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు కసరత్తును ప్రారంభించింది. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి పలు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసినా లబ్దిదారులకు పంపిణీ చేయని విషయం విధితమే. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లకు సంబంధించిన లబ్దిదారుల ఎంపికకు యాప్‌ను సీఎం ప్రారంభించడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి అడుగులు పడుతున్నాయి. ఈ ఏడాది 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. జిల్లాకు 3,500 ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయడానికి సర్కార్ రంగం సిద్ధం చేస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున మొత్తం 42 వేల ఇండ్లు రానున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఆయా మండలాల్లో



గ్రామాలవారీగా ఇందిరమ్మ కమిటీలను నియమిస్తుండడం తెలిసిందే. పార్టీ పరంగా ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని భావిస్తుంది. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సైతం ఇందుకు సిద్ధం చేస్తుండడం గమనార్హం.

'ఇందిరమ్మ' యాప్..

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి లబ్దిదారులను గుర్తించడానికి ఇందిరమ్మ యాప్‌ను సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గాలవారీగా ఈపథకాన్ని అమలు చేశారు. చాలా వరకు ఇండ్ల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పలు గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తయినా లబ్దిదారులకు కేటాయించకపోవడం విమర్శలకు తావిచ్చింది. పలు గ్రామాల్లో పేదలు విసిగిపోయి ఇండ్లకు వేసిన తాళాలను పగలకొట్టి మరీ ఇండ్లల్లోకి జీవిస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అంబేద్కర్‌నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా బిఆర్‌ఎస్ ప్రభుత్వం పంపిణీ చేయలేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఇండ్లకు అమర్చిన తలుపులు, కిటికీలు, విద్యుత్ కేబుల్, పరికరాలను దొంగిలించారు. దీంతో ఇప్పటికిప్పుడు ఆఇండ్లను పంపిణీ చేసే అవకాశం లేకుండాపోయింది. ఈఇండ్లను పరిరక్షించడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో పేదలు నేరుగా వెళ్లి తాళాలు పగులకొట్టి డబుల్ బెడ్‌రూం ఇండ్లలో చేరిపోయారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో జరిగాయి.

'డబుల్స్' పరిస్థితి ఏమిటో..?

ఇందిరమ్మ ఇండ్ల పథకం పరిస్థితి ఏమిటోగాని గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పరిస్థితి ఏమిటి ? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చాలా నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి వున్నాయి. అంతేకాదు పలు గ్రామాల్లో 'డబుల్స్' మంజూరైనా ప్రభుత్వ స్థలాలు లేక ఇండ్ల నిర్మాణం పూర్తి కానివి కూడా అధికంగా వున్నాయి. స్టేషన్‌ఘన్‌పూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో ఈపరిస్థితి అత్యధికంగా వుంది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం 'డబుల్స్' నిర్మాణానికి భూ సేకరణ చేయడంలోనూ విఫలమై ఈ పథకాన్ని నిర్వీర్యం చేసింది. వరంగల్ నగరంలోని గరీబ్‌నగర్‌ను అమీర్‌నగర్‌గా మార్చుతామని ప్రకటించి పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మిస్తామని నాటి సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించినా, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నేటికీ గరీబ్‌నగర్‌గానే వుంది తప్పా అమీర్‌నగర్‌గా మారలేదు. సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో గరీబ్‌నగర్ పేదరికం నేటికీ అలాగే కొనసాగుతుంది. ఇప్పటికైనా గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా నాటి 'డబుల్స్' అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులు కూడా పూర్తి చేసి వాటిని పేదలకందిస్తే కొంత న్యాయం జరుగుతుంది. పథకాలు నినాదాలకే పరిమితం కాకుండా ఆచరణలో మేలు చేసే విధంగా వుంటే ప్రజలు ప్రభుత్వ పథకాల పట్ల హర్షించే అవకాశం లేకపోలేదు. అది కానిపక్షంలో విమర్శలు తప్పవు.

మహిళలకు ప్రభుత్వం ఆర్థిక చేయూత

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా చేయూతనందిస్తుందని రాష్ట్ర అటవీ, దేవదాయ పర్యావరణ శాఖామంత్రి కొండా సురేఖ అన్నారు.ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు రాష్ట్ర అటవీ దేవదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం ప్రభుత్వ మహాత్మా గాంధీ ఆస్పత్రి ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను, జీడబ్ల్యూఎంసీ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజ కవర్గంలో రూ.1.35 కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకు స్థాపనలు, ఎంజీఎంలో ఓపి రోగుల కోసం ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ లతో కలిసి ప్రారంభించారు. స్వచ్ఛతనం పచ్చదనంలో భాగంగా ఆస్పత్రి ఆవరణలో మేయర్, కలెక్టర్, కమిషనర్, డీఎఫ్ ఓలతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహి ళలకు వ్యవసాయ, వ్యాపార, విద్య రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల అటెండెంట్‌లకు క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు. మహిళ సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. జిల్లావ్యాప్తంగా ఇందిరా మహిళ శక్తి పథక కార్యకలాపాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చెన్నా రావుపేట మండల మహిళ సమాఖ్యకు, పట్టణంలో ఖిలా వరంగల్ తెలుగు తల్లి టీఎల్‌ఎఫ్ లకు మంత్రి కొండా సురేఖ, మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి ట్రోఫీని బహుకరించి వారిని సన్మానించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం జీ డబ్ల్యూఎంసీ పరిధిలోని 42వ డివిజన్ లో స్మార్ట్ సిటీ పథకం క్రింద రూ.28. 78 లక్షల వ్యయంతో నిర్మించిన రంగశాయిపేట ఆర్టీవో జంక్షన్ ను, 27 వ డివిజన్ లో రూ. 46. 48 లక్షల వ్యయంతో నిర్మించిన వెంకట్రామ జంక్షన్ ను ప్రారంభించారు. అదేవిధంగా బల్దియా సాధారణ



నిధులతో 19వ డివిజన్‌లో రూ. 30 లక్షల వ్యయంతో వివేకనంద కాలనీలో నిర్మించే సీసీ రోడ్లు, మురుగు కాలువలను, 18 వ డివిజన్‌లో ప్రతాప్ నగర్ ప్రాంతంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, అబ్బని కుంట కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు గుండెకాయలా ఉన్న ఎంజీఎం ఆస్పత్రికి ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజాంబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల నుండి వివిధ ఆరోగ్య సమస్యల చికిత్స కొరకు ప్రజలు వస్తుంటారని, ఇటీవల రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎంజీఎంను సందర్శించి రోగులకు మెరుగైన సేవలు అందించుటకు మరింత బలోపేతానికి పలు సూచనలు చేశారని తెలిపారు. ఎంజీఎంలో ఓపి రోగుల సౌకర్యార్థం నవీకరించిన కంప్యూటర్ కౌంటర్లు, ఫార్మసీ కౌంటర్లను ప్రారంభించుకోవడం వల్ల రోగులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని మంత్రి తెలిపారు.ఆస్పత్రిలోని అన్ని విభాగాలను దశలవారీగా మరింత అభివృద్ధి చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందింస్తామమన్నారు. ముఖ్యంగా డయాలసిస్, హృద్యోగ, పీడియాట్రిక్ విభాగాలను ప్రభుత్వ, సీ ఎస్ ఆర్, తదితర నిధుల ద్వారా మరింత బలోపేతం చేసి ఎలాంటి పేషేంట్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమాల్లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, కావేటి కవిత, చింతాకుల అనిల్‌కుమార్, వస్కుల బాబు, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, ఎంజీఎం పర్యవేక్షకులు శశికుమార్, ఆర్ఎంఓలు మురళి శ్రీనివాస్, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్‌లో గురువారం అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రూ. 30లక్షల జనరల్ ఫండ్ నిధులతో 19వ డివిజన్‌లో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ పనులను త్వరగతిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ లో ఇంకా మిగిలిన సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని కార్పోరేటర్‌ను కోరారు. కాశిబుగ్గలోని సీతా రామాంజనేయ



దేవాలయ ముఖద్వారాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. వరంగల్‌ను అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వరంగల్ ప్రజల తరపున మంత్రి కొండా సురేఖ కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్‌రాజ్, అంబి సాంబరాజు, భూక్య మోతీలాల్ నాయక్, కూచన రవీందర్, సిలువేరు రాజు, ఏకాంబరం, హరి ప్రసాద్, దేవర ప్రసాద్, పల్లకొండ హరి, కిరణ్, లక్ష్మణ్, సుధాకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సారయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ గుండేటి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను గురువారం 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎమ్మెల్సీగా బస్వరాజు సారయ్య బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు సాధించి ప్రజలకు సేవ చేయాలని అయన ఆకాంక్షించారు.



దెబ్బతిన్న రోడ్లు పంటలను పరిశీలించిన కేంద్ర బృందం



ప్రభుత్వ నివేదికలపై కేంద్రం ఆరా

నవతెలంగాణ-నెక్కొండ

ఇటీవల సెప్టెంబర్ మాసం మొదటి వారంలో మండలంలో దెబ్బతిన్న వరదల కారణంగా దెబ్బతిన్న పంటలు, రోడ్లు, కాజువేలను కేంద్రం బృందం సభ్యులు గురువారం పరిశీలించారు. వెంకటాపురం గ్రామంలో వరదల కారణంగా, దెబ్బతిన్న చెరువు వరద ల కారణంగా దెబ్బతిన్న పంటలను, లో లెవెల్ కాజు వేళ్లలో పరిశీలించి పంటల నష్టంపై సభ్యులు మాట్లాడారు. కేంద్ర బృందం పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్‌మెంట్(పీడీఎన్‌ఏ) సభ్యులు ప్రొఫెసర్ శంకర్, డాక్టర్ శివ, డి.పవన్‌రెడ్డి, రచన, షేక్.ఇమామ్‌లు వరదల ప్రభావంతో మండలంలో దెబ్బతిన్న రోడ్లను, పంటలను, చెరువులను పరిశీలించి ప్రభుత్వ నివేదికల అనుగుణంగా నష్టం అంచనా వేశారు. రోడ్లు, పంట నష్టాలపై కేంద్ర బృందం సభ్యులకు బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోతు శ్రీధర్ వివరించారు. కేంద్ర బృందం వెంట అధికారులు మోహన్ అగర్ల్, శాస్త్రవేత్త శ్రీనివాస్‌రెడ్డి, పశుసంవర్ధక జేడీ డాక్టర్ శ్రీనివాస్‌రావు, బాలకృష్ణ , నోడల్ అధికారి, తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పిఆర్ ఏఈ రాజ్ కుమార్, వ్యవసాయ అధికారి నాగరాజు, ఆర్ఐ నరేందర్, పంచాయతీ కార్యదర్శి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తా

యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్

నవతెలంగాణ-పర్వతగిరి



కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన ఎన్నికకు పరోక్షకంగా ప్రత్యేకంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎన్నిక

నవతెలంగాణ-చెన్నారావుపేట




వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలం లోని అమీనాబాద్ గ్రామానికి చెందిన యువనాయకుడు బండి హరీష్, ఉపాధ్యక్షులుగా మండలం లోని మాధవనగర్ (ఎల్లాయగూడెం) గ్రామానికి చెందిన రూపిక శ్రవణ్‌కుమార్ లు ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, యూత్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాపైనమ్మకంతో మాకు ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

సీఐటీయూ, కేవీపీఎస్ డిమాండ్

నవతెలంగాణ-నయీంనగర్

డిసెంబర్ 1న వరంగల్ జిల్లాలోని జక్కలొద్ది మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ బిక్షపతిని వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆదివారం నిడిగొండ రజిత అనే పేరెంట్ తన కుమారుడు జక్కలఒది



మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్నాడని, అతడు అనారోగ్యానికి గురికావడం వల్ల ఆమె పాఠశాలకు వెళ్లగా ప్రిన్సిపాల్ ఆమెపై దురుసుగా ప్రవర్తిస్తూ మాట్లాడటం సరికాదన్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులపై దురుసుగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ భిక్షపతిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఎంబీఓ రమేష్‌కు వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుమంద మల్లేశం, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎస్ రజిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరి కొయ్యల దహనంతో నష్టం

నవతెలంగాణ-ఆత్మకూరు

వరి కొయ్యల దహనంతో నేల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా ఆత్మకూర్, నీరుకుళ్ల గ్రామాల్లో రైతులకు నేల సాగుపై పలు సూచనలు చేశారు. వరి కోతలు పూర్తయ్యాక కొయ్యలు కాల్చొద్దని, వాటిని కాల్చడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు చనిపోతాయని సూచించారు. రైతులు భూసార



పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలన్నారు.భూసార పరీక్షలతో నేలలోని సాంద్రత తెలుస్తుందని,వాటి ఆధారంగా ఎరువులు ఎంచుకోవాలని సూచించారు. వరి కోసిన అనంతరం వరి కోయాలున్న పొలంలో నీరు నింపి సూపర్ లేదా ఇతర ఎరువులు వేసి కొన్ని రోజులు వదిలేయాలని, కొయ్యలు నీటిలో మురిగి ఎరువుగా మారి నేలకు బలాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఈఓ సౌమ్య, నీరుకుళ్ల సొసైటీ సీఈవో ఓదెల లక్ష్మయ్య, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా రాస్తారోకో

నవతెలంగాణ-కమలాపూర్

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హుజు రాబాద్-పరకాల ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ ధర్నా రాస్తారోకో



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలులో విఫలమైందని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రశ్నించినందుకు ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయమని అడిగితే బీఆర్ఎస్ మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకొని వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సమ్మయ్య, పుల్ల శ్రీనివాస్, మాట్ల రాజ్ కుమార్, మాట్ల ప్రవీణ్, మాట్ల శ్రీకాంత్, మల్లారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పనులను పరిశీలించిన డిఆర్డిఓ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో గురువారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామపంచాయతీ ఆవరణలో చేపడుతున్న నర్సరీ పనులను హనుమకొండ జిల్లా డిఆర్డిఓ శ్రీను పరిశీలించారు. గ్రామానికి సరిపడా మొక్కలను పెంచాలని సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. గ్రామంలో రాజయ్య ఇంటి



వద్ద పశువులపాక నూతన నిర్మాణానికి ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీనివాస్, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి ఏపీవో విద్యావతి ఈసీ, పంచాయతీ రజనీకాంత్ పంచాయతీ కార్యదర్శి భార్గవి, టి ఏ సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్, కరోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రోత్సహించాలి

ఎంఈవో రవీందర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

దివ్యాంగులను ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాలని ఎంఈవో రవీందర్ అన్నారు. గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పీఎం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి నేతృత్వంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు పరుగుపందెం, కుర్చీ పరుగు, డ్రాయింగ్ పోటీలు



నిర్వహించి బహుమతులను అందజేశారు. మిగతా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులందరికీ బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఎంఈఓ ఈసరి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాల పంపిణీ, రవాణా భత్యం,ఎస్కార్ట్ అలవెన్స్‌లపై వివరించారు. వైకల్యాలు రావడానికి గల కారణాలను తెలుపుతూ వాటి నివారణ మార్గాలను సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వివక్షతో చూడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్ , బిల్లా మహేందర్ ,వాసుదేవ రెడ్డి, రాములు, ఐఇఆర్ పి లు వీరాస్వామి, మమత సిఆర్పిలు రమేష్, నాగరాజు, రజని, రాజకుమార్,కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, ఎంఐసి కోఆర్డినేటర్ భార్గవి, మెసెంజర్ శ్రవణ్ మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నేతలను అడ్డుకున్న హాస్టల్ సిబ్బంది

నవతెలంగాణ-హసన్‌పర్తి

గురుకులబాట కార్యక్రమంలో భాగంగా గురువారం బీఆర్ఎస్వీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్‌లోని మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల హాస్టల్ వద్దకు వెళ్లగా ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బంది అడ్డుకున్నారు.పై అధికారుల ఆదేశాలు ఉన్నాయని, అంటూ గేటుకు తాళం వేసి, వారిని



బయటనే నిలిపివేశారు. స్వచ్ఛందంగా విద్యార్థులు తమ దగ్గరకు రాకుండా అధికారులు నిలిపివేశారని వారు వాపోయారు. దీంతో వసతి గృహంలో సరైన నీటి వసతి కల్పించాలని, నాణ్యమైన కూరగాయలు వినియోగించుకోవాలని, సానిటరీ పరిస్థితి మెరుగు పర్చాలని, సన్న బియ్యాన్ని వాడాలని టిఆర్ఎస్వీ నాయకులు నినాదాలు చేశారు. ఈ సమాచారంతో స్థానిక పోలీసు అధికారులు తమ సిబ్బందితో అక్కడకు చేరుకొని టిఆర్ఎస్వీ నాయకులను కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కి తరలించారు. అదుపులోకి తీసుకున్న వారిలో స్థానిక కార్పొరేటర్ దివ్యరాణి రాజునాయక్, హసన్‌పర్తి బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బండి రజని కుమార్,టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్, చంద్ర, బీఆర్ఎస్వి హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంద్రకోట రాకేష్,బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు గొల్లపె ల్లి వీరస్వామి,65డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు,జాగృతి జిల్లా అధ్యక్షుడు పపోజు శ్రీకాంతచారి, మాజీ సర్పంచ్ కుమార్, ఎల్లపూర్ గ్రామ అద్యక్షులు,దోమ శ్రీనివాస్,చిర్ర ప్రకాష్‌గౌడ్, హనుమకొండ స్నేహిత్ ఉన్నారు.

రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

ఏడిఏ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-సుబేదారి



విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వైపు రైతులు మొగ్గు చూపాలని వ్యవసాయ ఏడిఏ లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం ప్రపంచ మృతిక దినోత్సవం సందర్భంగా హనుమకొండలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేల సంరక్షణ, మట్టి పరీక్ష ప్రాముఖ్యత, మట్టి పరీక్ష చేసే విధానం గురించి రైతులకు వివరించారు. వరి కోతల తర్వాత వరిగడ్డిని కాల్చకుండా పొలంలోనే కలియ దున్నాలని సూచించారు. పంట అవశేషాలు కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమిలో ఉన్న పోషకాల లభ్యత తగ్గుతుందన్నారు. దీంతో పాటు మట్టిలో పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు చనిపోయే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో 25నమూనా మట్టి పరీక్ష ఫలితాలు సాయిల్ హెల్త్ కార్డులు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయధికారి, ఏఈఓ, ఉపాధ్యాయుడు రాజశేఖర్ రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడీ విధానాలతో భవిష్యత్‌లో దేశానికి ముప్పు

హనుమకొండ జిల్లా మహాసభల లోగో ఆవిష్కరణ

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-నయీంనగర్

ప్రధాని మోడీ విధానాల వల్ల భవిష్యత్‌లో దేశానికి ముప్పు వాటిల్లనుందని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా 2వ మహాసభలు డిసెంబర్ 14, 15 తేదీలలో హాసనపర్తిలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం హనుమకొండ జిల్లా రామ్‌నగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో మహాసభల లోగోను తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో తమ్మినేని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను కొల్లగొట్టి పది మంది కార్పొరేట్లకు కోట్లాది రూపాయలను అప్పనంగా అప్పజెప్తున్నారని, సామాన్య ప్రజలు మాత్రం పేదరికంలోకి నెట్టబడేలా విధానాలను అనుసరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుచట్టాలపై ఢిల్లీలో రైతులు ఉద్యమం చేపట్టగా మోడీ వెనక్కు తగ్గారని, కొన్ని హామీలను సైతం ఇచ్చారని గుర్తుచేశారు. కానీ వాటిని ఇప్పటివరకు అమలుచేయలేదని అన్నారు. రైతులకు కనీసం గిట్టుబాటుధర చట్టం తేవాలని, సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని కాపాడాలని, ఢిల్లీ ఆందోళనలో రైతులపై పెట్టిన అక్రమకేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మరోమారు రైతులు ఢిల్లీ బాట పడుతున్నారని చెప్పారు. మోడీ విధానాల వల్ల రైతులు దివాళా తీస్తున్నారని, అప్పులు, ఆత్మహత్యలు పెరిగి గ్రామాలను వదిలి పట్టణాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. రైతుల భూములను కార్పొరేట్‌శక్తులకు అప్పజెప్పేందుకు అగ్రిస్‌యాక్టు పథకాన్ని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చేందుకు యత్నిస్తోందని తెలిపారు. ఈ యాక్ట్ ద్వారా భూములను



కంప్యూటరీకరణ చేసి రైతు ఐడీ కార్డుతో దాన్ని అనుసంధానం చేసి కొనుగోలు, అమ్మకాలు సులువుగా జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. తద్వారా బలహీనమైన రైతులకు ఆశచూపి ఆ భూములను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని, ఈ యాక్ట్ ద్వారా భవిష్యత్‌లో రైతులు కూలీలుగా మారే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాలకు హక్కులు లేకుండా మోడీ కొత్తచట్టాలు తీసుకొస్తున్నారని, దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం ద్వారా స్థానిక సంస్థలు నిర్వీర్యం కావడంతో పాటు ప్రాంతీయ పార్టీలు కనుమరుగవుతాయని తెలిపారు. ప్రజలు తిరగ బడితే ప్రభుత్వాల మనుగడ కష్టమని, ఇటీవల శ్రీలంక, నేపాల్‌లో జరిగిన పరిణామాలే ఉదాహరణ అని అన్నారు. లగచర్లలో ఫార్మాకంపెనీ రద్దు కమ్యూనిస్టులు ముందుండి పోరాడటం వల్లనే సాధ్యమైందని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలు నిర్వహించి బలమైన శక్తిగా ఎదుగుతామని, ఎర్రజెండాకు పూర్వ వైభవం తేవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, వీరన్న, జి.రాములు, తిరుపతి, కె.లింగయ్య, ఎల్ దీప పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది లోనే సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చేసి ఉద్యోగాలను భర్తీ చేశారని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని నరసింహులపల్లె, గట్ల కానిపర్తి, సూరంపేట, గోవిందాపూర్, పెద్దకోడెపాక, కొప్పుల, కాట్రపల్లి, రాజుపల్లి, అప్పయ్యపల్లి, హుస్సేన్పల్లి గ్రామాలలో గురువారం ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శాయంపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో పలువురు రైతులకు ఉచిత మినుము బస్తాల పంపిణీ కార్యక్రమం ఏవో గంగా జమున



అధ్యక్షతన చేపట్టగా ఎమ్మెల్యే పాల్గొని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ 10ఏండ్ల పాలనలో కేవలం 7,800 టీచర్ల కొలువులను భర్తీ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే 11,062 ఉపాధ్యాయ పోస్టర్లను భర్తీ చేశారని అన్నారు. సింగరేణిలో 7,090 కి పైగా మెడికల్ ఉద్యోగాలు, 8,300 రెసిడెన్షియల్ ఉద్యోగాలతో పాటు అనేక ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. అతి త్వరలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసినట్లు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను నెమరు వేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. తాను కేవలం పాలకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తూ, రోజుకు 18గంటల పాటు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పాటు పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి, నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, కుక్కల బిక్షపతి, మారపల్లి కట్టయ్య, మార్కండేయ, రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

పాలకుడిలా కాదు.. సేవకుడిలా అభివృద్ధి చేస్తున్నా

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని సమయానూసారంగా ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 62వ డివిజన్ కాజీపేట, రహమాత్‌నగర్‌లో రూ.40లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పదేళ్లలో కాజీపేట ప్రజలకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు చేసిందేమీ లేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కనపడుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాజీపేట



బస్టాండ్ నిర్మాణానికి, డివిజన్ ఏర్పాటు, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశామని అన్నారు. దళితులకు ఇస్తానన్న మూడెకురాల భూమి ఇవ్వలేదు, కేజీ టు పీజీ ఉచిత విద్య అందించలేదు, ఫీజు రియింబర్మెంట్స్ చేయలేదు, ఆరోగ్యశ్రీకి నిధులు మంజూరు చేయకుండా ప్రభుత్వ యూనివర్సిటీలకు మొండిచేయి చూపించి, ప్రైవేట్ యూనివర్సిటీ లకు ఆజ్యం పోశారని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ప్రతి ఒక్కటి అమలు చేస్తూ, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని మెరుగు పడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ కుమారస్వామి, సుంచు అశోక్, అధికార ప్రదినిది ఎండి అంకుస్, నాయకులు యం వి రాజు, సీరిల్ లారెన్స్, కుమ్మరి నీలమ్మ ,ఎండి రఫీ, మాచర్ల జయాకర్, రంగు సుదీర్, శివరాం,శివరామ్, బైరబోయిన రమేష్,అశోక్, కూకట్ల రమేష్, ఓజ్హా కరుణాకర్, పాక భాస్కర్, శ్రీనివాస్ యాదవ్, రజియా, సులోచన,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలను అందించాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-కమలాపూర్

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముప్పై పడకల ఆసుపత్రిలో ఔట్ పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రికి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ఎలా పని చేస్తున్నాయి, వాటి పరిస్థితి ఏంటి, ఆసుపత్రిలో తాగునీటి పరిస్థితి, ఎక్కడి నుండి వస్తుందనే వివరాలతో పాటు ప్రసూతి సేవల విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ఆస్పత్రికి సంబంధించిన విషయాలను వైద్యాధికారులను



అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు అయ్యేట్టు చూడాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన వృద్ధురాలిని ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ పి.డి. శ్రీనివాస్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్

మండలంలోని మరిపెల్లిగూడెంలోని రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. రైస్ మిల్లులో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన సన్న, దొడ్డు రకం ధాన్యం మిల్లుకు రాగా వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మిల్లులో ధాన్యం పడుతుండగా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిఒ కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

న్యూమరికల్ ఆప్టిమైజేషన్‌పై మూడ్రోజుల సదస్సు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ ఎన్ఐటీలో ఇంజినీరింగ్, సైన్సెస్‌లో న్యూమరికల్ ఆప్టిమైజేషన్‌పై రెండో అంతర్జాతీయ మూడు రోజుల సదస్సు-2024గురువారం ప్రారంభమైంది. 2024 డిసెంబర్ 5నుండి డిసెంబర్7 వరకు గణిత శాస్త్ర విభాగం, కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగంతో కలిసి మూడు రోజుల సదస్సును నిర్వహించనున్నట్టు ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ జీవితమైనా, ఇంజినీరింగ్ సమస్యలైనా ఆప్టిమైజేషన్



అనేది మన జీవితంలో భాగమని అన్నారు. ఖతార్‌కు చెందిన ప్రొఫెసర్ పిఎన్ సుగనాథన్ ఆన్‌లైన్‌లో కీలకోపన్యాసం చేశారు. కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దేబాషిస్ దత్తా మాట్లాడుతూ పరిశోధనా పత్రాలను సమర్పించేందుకు పది ట్రాక్‌లు ఉన్నాయని తెలిపారు. సమావేశంలో రెండు ప్రత్యేక ట్రాక్‌లు ఉన్నాయన్నారు. ఒకటి అండర్ గ్రాడ్యుయేట్ పరిశోధన. దీనికి వివిధ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు చెందిన బీటెక్ విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది అన్నారు. మరొకటి ఆప్టిమల్ హెల్త్ అని రెండు టెక్నికల్ సెషన్‌లు ప్లాన్ చేయబడి ఉదయం యోగా సెషన్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సదస్సుకు సంయుక్త కార్యదర్శులుగా ప్రొఫెసర్ జగన్నాథ్ రాయ్, ప్రొఫెసర్ సుజిత్‌దాస్ వ్యవహరిస్తారని తెలిపారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అడిగొప్పుల ప్రవీణ్

నవతెలంగాణ-ధర్మసాగర్



ధర్మసాగర్ మండల కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడిగా ధర్మసాగర్‌కు చెందిన అడిగొప్పుల ప్రవీణ్ విజయం సాధించారని ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలు ఆగస్ట్ నెలలో జరగగా అతనికి 733 ఓట్లు వచ్చియని తెలిపారు. మండలంలోని దేవునూర్ గ్రామానికి చెందిన కొనగంటి రంజిత్‌కు 493 ఓట్లు వచ్చినందున అతన్ని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన నాయకులకు, సహచర మిత్రులకు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాగరాజు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన సాధు నాగరాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం సాధు నాగరాజు, మారేపల్లి రవివర్మ పోటీ పడ్డారు. బుధవారం సాయంత్రం ప్రకటించిన ఫలితాలలో నాగరాజుకు 942 ఓటింగ్ రాగా, రవివర్మకు 594 ఓట్లు వచ్చాయి. నాగరాజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గెలుపొందడంతో యూత్ సభ్యులు శాయంపేట బస్టాండ్ సెంటర్లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నాగరాజు ను శాలువాతో సత్కరించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి అభినందించారు. పార్టీ పటిష్టత కోసం తనవంతు కృషి చేస్తానని నాగరాజు తెలిపారు. తన గెలుపుకు సహకరించిన యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష

బహుమతులు ప్రదానం చేసిన ఎంఈఓ

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ గణిత ఫోరం, నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో, మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి గణిత పరీక్షను నిర్వహించినట్లు టీఎంఎఫ్ నడికూడ మండల శాఖ అధ్యక్షులు మోడెం రాజేందర్‌బాబు, ప్రధాన కార్యదర్శి బి.రజనీకాంత్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా నడికూడ మండల విద్యాశాఖాధికారి కె. హనుమంతరావు, 30 మంది




విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ గణితాన్ని ఇష్టంగా నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గణితాన్ని ప్రాథమిక స్థాయి నుండి నేర్చుకోవాలని తెలిపారు. టీఎంఎఫ్ నడికూడ మండల శాఖ అధ్యక్షులు మోడెం రాజేందర్‌బాబు మాట్లాడారు. ప్రతిభా పరీక్షలో మొదటి బహుమతి ఆర్. రాంచరణ్ వరికోల్, రెండవ బహుమతి ఓ.సాయితేజ, వరికోల్ మూడవ బహుమతి ఇ.భరత్ లు నార్లపూర్ లకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్, గణిత ఉపాధ్యాయులు శ్రీమతి, డి. కళ్యాణి, ఓ.రాజయ్య, బాలాజీ, శ్రీ సునిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష

నవతెలంగాణ-వేలేరు

డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా తెలంగాణ గణిత ఫోరం వేలేరు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక వేలేరు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం మండలస్థాయి గణిత ప్రతిభాపరీక్షా పోటీలు నిర్వహించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు మండల స్థాయి గణిత పరీక్షలో పాల్గొన్నారు. ఈ ప్రతిభా పరీక్షలో జిల్లా పరిషత్ పాఠశాల విభాగంలో ప్రథమ



స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ పీచర విద్యార్థులు కె.కళ్యాణి బేగం, ద్వితీయ స్థానంలో వి.అక్షయలు, జడ్.పి.హెచ్.ఎస్ ఎర్రబెల్లి విద్యార్థి ఏ వెంకటేష్ నిలిచారు. గురుకుల పాఠశాల విభాగంలో ప్రథమ స్థానంలో కేజీబీవీ వేలేరు విద్యార్థిని కే వర్షిని , ద్వితీయ స్థానంలో టీజీఆర్ఎస్ వేలేరు విద్యార్థి ఐ .ధనుంజయ, తృతీయ స్తానంలో కేజీబీవీ విద్యార్థి ఎం హర్షితా నిలిచారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ఎం.చంద్రమౌళి, జెడ్పిహెచెస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్ ఎం జి రాజన్న విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కే శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బి దయాకర్, గణితశాస్త్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కెయు మూడో సెమిస్టర్ టైం టేబుల్ విడుదల

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. మూడవ సెమిస్టర్ (రెగ్యులర్, ఎక్స అండ్ ఇంప్రూవ్మెంట్) పరిక్షలు డిసెంబర్ 18 నుంచి మధ్యహ్నం 2 నుండి 5 గంటల మధ్య నిర్వహిస్తునట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహ చారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి.ఎస్. ఎల్. సౌజన్య ఒక ప్రకట నలో తెలిపారు, మొదటి పేపర్ 18, రెండవ పేపర్ 20 న, మూడవ పేపర్ 23 న నాల్గవ పేపర్ 27న , ఐదవ పేపర్ 30న అరవ పేపర్ జనవరి 2 న నిర్వహిస్తునట్టు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు అని వారు పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

అత్తమామలు దూషించారని తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మొగుళ్లపల్లి మండలకేంద్రంలో చోటుచేసుకుంది. గురువారం ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన రాయిశెట్టి రాజ్ కుమార్(26)కు పోతుగళు గ్రామానికి చెందిన కొంతం సదయ్య కూతురు రమ్యతో ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. వీరికి పాప కూడా ఉంది. ఈ నెల 3న ఆమె కూతురు పురుడు కార్యక్రమానికి తన కుటుంబ సభ్యులతో కలిసి తన అత్తగారిల్లైన పోతుగల్లు గ్రామానికి వెళ్లాడు. కార్యక్రమం అనంతరం మృతుడి అత్త మామలు కొంతం రాజేశ్వరి, సదయ్య వారి కూతురుని పంపకపోగా దుర్భాషలాడాడు. దీంతో తీవ్ర మనోవేదనకు గురై ఈ నెల 4న మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీ స్థలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి రాయిశెట్టి మూగయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మండలస్థాయి గణిత టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-వెంకటాపురం



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం మండల స్థాయి గణిత టాలెంట్ పరీక్ష నిర్వహించారు. మండలంలోని వెంకటాపురం, ఆలుబాక చిరుతపల్లి 1, చిరుతపల్లి 2, లక్ష్మీనగరం, కెవిజిబీపాఠశాల విద్యార్థులు హాజరైయారు. ప్రథమ స్థానాలు లక్ష్మీ ప్రసన్న.రోహిత్, ద్వితీయ స్థానాలు లక్ష్మీ వసుధ వర్షిని. లక్ష్మీ ప్రసన్న కైవసం చేసుకున్నారు. అలాగే జిల్లా స్థాయిలో ఈ నెల 7న జరిగే టెస్టుకు హాజరుకానున్నారు. విద్యాశాఖ అధికారి జీవివి సత్యనారాయణ, గణిత ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, సుజాత, రామ్ కోటి,వెంకటేష్, భాను ప్రకాష్, బి సరోజినీ, సునీత షర్మిల, వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మిఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రతిపాదనలు అందించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు, ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది పోస్టుల భర్తీ, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పర్యవేక్షణలో ఉన్న పనుల పురోగతిపై చర్చించారు. ప్రజలకు అవసరమైన మెరుగైన వైద్య సేవలందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పన అవసరమైన పరికరాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. ఖాళీ పోస్టులపై వివారలు అందచేయాలన్నారు. 63 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పురోగతిలో ఉన్నాయని, పనులు వేగవంతం చేయాలని సూచించారు. జాప్యం చేసే కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలన్నారు. 10 ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణానికి స్థల సమస్య ఉందని కాటారం సబ్ కలెక్టర్, భూపాలపల్లి ఆర్డీఓలకు నివేదికలు ఇవ్వాలని వైద్యాధికారికి సూచించారు. చిట్యాల, మహాదేవపూర్ కమ్యూనిటీ ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాలు వేసేందుకు షెడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. డీఎంహెచ్ఓ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు నవీన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ర్యాంజేంద్రప్రసాద్, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పశుగణన సర్వే

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం చెల్పూర్ పశు వైద్యాధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన అఖిలభారత పశు గణన సర్వేను గురువారం జిల్లా పశు వర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పశు గణన సర్వే తో డేటా తయారు చేస్తామన్నారు. ఈ సర్వేతో ఎన్ని పశువులు ఉన్నాయో స్పష్టంగా తెలుస్తుందన్నారు. తద్వారా పశువులకు వ్యాక్సిన్లు. మం దులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమం 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతు తమ పశువుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిచంద్రరెడ్డి, కారోబార్ వేణు, గోపాలమిత్ర రాజేంద్రచారి పాల్గొన్నారు.

ప్రపంచ నేల దినోత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూరు రైతు వేదికలో గురువారం "ప్రపంచ మత్తిక (నేల) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీజ తెలిపారు. నేల ఎంత సారవంతంగా ఉంటే అంత దిగుబడి వస్తుందన్నారు. నేలని కాపాడుకోవాలని, మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడి కలుషితం చేయొద్దన్నారు. వరి కొయ్యలను కాల్చకుండా ఉండాలన్నారు. నేల ఎంత ముఖ్యమైనదోని తెలుసుకోవడానికి దాని విలువ గుర్తించడానికి డిసెంబర్ 5న ప్రపంచం మత్తిక (నేల) దినోత్సవం జరుపుకుంటున్నట్టు వివరించారు. ఏఈఓలు శిరీష, పృథ్వి, సంధ్య, రైతులు పాల్గొన్నారు.

అడవిలో అగ్ని ప్రమాదాలను నివారించాలి

కొయ్యూర్ ఎఫ్ఆర్ఓ రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు



అడవిలో అగ్ని ప్రమాదాల నివారించాలని అటవీశాఖ కొయ్యూర్ రేంజ్ అధికారి రాజేశ్వర్‌రావు పశువుల కాపర్లను, రైతులను,ప్రజలను కోరారు. గురువారం మండలంలోని కొయ్యూర్ రేంజ్ పరిధి కిషన్‌రావుపల్లి బిట్ గ్రా మాల్లో పశువుల కాపరులకు, గ్రామస్తులకు ముమ్మరంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడారు. అటవీ రక్షణలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఫైర్ లైన్లు చేస్తూ.. ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ బ్లోయర్లతో నిప్పు ఆర్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ నష్టం పెద్దగా జరుగుతుందని తెలిపారు. వన్యప్రాణుల ఆవాసం చెదిరి విలువైన వృక్ష సంపద కనుమరువవుతుందన్నారు. ప్రజల్లో చైతన్యం వస్తే అగ్ని ప్రమా దాలు నివారించవచ్చని తెలిపారు. చిన్నచిన్న చెట్లను మేతకు నరికితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

డీఆర్‌డీఓ పీడీ నరేష్

నవతెలంగాణ-గణపురం



మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని డీఆర్డీఓ పీడీ నరేష్ అన్నారు. గురువారం మండలంలోని చేల్పూర్ గ్రామంలో అశ్విని సంఘం సభ్యురాలు, వీవో ఝాన్సీలక్ష్మి బ్యాంక్, స్వంత నిధులతో ప్రజా పాలనలో భాగంగా మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘ సభ్యులకు రుణాలు అందిస్తున్నామన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు ఏదో ఒక షాప్ పెట్టి ఆర్థికంగా ఎదగాలని కోరారు. అడిషనల్ పీడీ గోబిందరావు జాదవ్, డీపీఎం రవికుమార్, ఎంఎస్ అధ్యక్షురాలు విజయ, ఏపీఎం ఇమామ్, సీసీ శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన ఎర్రజెండా...

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో పలు పోరాటాలు
అరుణమయమైన ఏటూరునాగారం
పలు పోరాటాలకు భవిష్యత్ ప్రణాళిక



నవతెలంగాణ-వెంకటాపురం

సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్రజెండా ప్రత్యక్షం అవుతుంది. ఫలితం ఆశించకుండా పోరాడటమే సీపీఐ(ఎం) విధానం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే 2019లో ములుగు జిల్లా ఆవిర్భవించింది. 9మండలాలు, 174పంచాయితీలు, 2లక్షల34 వేల ఓటర్లు గల ములుగు జిల్లాలో సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పలు పోరాటాలకు రూపకల్పన చేశారు. పేదలపక్షాన వారి సమస్యలపై పోరాడారు. ప్రధానంగా ఏజెన్సీ గిరిజనుల కోసం పోడు పోరాటం, నిలువ నీడలేని వారి కోసం గూడు పోరాటం చేశారు. ప్రజా పోరాటాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సాగాయి. రైతులు, కూలీలు, అసంఘటిత కార్మికుల పక్షాన పోరాటాలు చేశారు. వ్యవసాయ కూలీలకు తమ శ్రమకు తగిన వేతనం చెల్లించాలని, వెంకటాపురం, వాజేడు, ఏటునాగారం మండలాల్లో ధర్నాలు, రాస్తారోకోలు చేయడమే కాకుండా ఏకంగా కూలీ పనులు బహిష్కరించారు. దీంతో ఏజెన్సీలో సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండా ప్రత్యక్షమవుతుందని ప్రజల్లో బలంగా నాటుకుంది.

పూర్వ వైభవం దిశగా సీపీఐ(ఎం)

ఏజెన్సీలో పూర్వ వైభవం దిశగా పార్టీ ప్రణాళికలను చేపడుతుంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వాజేడు మండలంలోని పొంగాల, కృష్ణాపురం, గుమ్మడిదొడ్డి సర్పంచ్‌లు, వెంకటాపురం మండలంలోని అలుబాకా, బోధపురం బోదాపురం, రాచపల్లి, ఏదిరా, సూరవేడు, గోవిందన్నపేట మండలంలోని పసర, రంగాపురం, గాంధీనగర్, తాడ్వాయి, లింగాల, బంధాల కన్నాయిగూడెంలోని భూపతిపురం, ములుగు పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వార్డు మెంబర్ల గెలుపు కోసం పార్టీ ఎనలేని కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చింది.

భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు

ఏటునాగారం మండలంలో 6,7తేదీల్లో సిపిఐ(ఎం) పార్టీ ములుగు జిల్లా రెండో మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభల్లో ఏజెన్సీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టే పలు పోరాటాలకు రూపకల్పనలు చేయనున్నారు.

అరుణమయమైన ఏటూరునాగారం

మహాసభలకు వేదికైన ఏటూరు నాగారం అరుణమయమైంది. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ ఆధ్వర్యంలో 9మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నేతలు జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని గోడ పత్రికలు, వాల్ పేయింట్లు భారీగా ఏర్పాటు చేశారు. మహాసభల ప్రాంతం నుండి మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ఎర్రజెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలు, బోర్డులు, అమరవీరుల ఫోటోలు ఏర్పాటు చేయడంతో ఏటురునాగారం అరుణమయం అయింది.

నేటి నుంచి జిల్లా 2వ మహాసభలు

హాజరుకానున్న రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)



ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంగా నేడు(శుక్రవారం) నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా 2వ మహాసభలకు పార్టీ నాయకులు వేదికను సిద్ధం చేశారు. కొన్ని రోజులుగా మహాసభలను విజయవంతం చేయడానికి జిల్లా పార్టీ నాయకులు బీరెడ్డి సాంబశివ, తుమ్మల వెంకటరెడ్డి, ఎండీ దావుద్, చిటపట రమేష్‌లు అహర్నిశలు కృషి చేస్తున్నారు. సభకు తరలిరానున్న ప్రజానీకానికి మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మహాసభల ఏర్పాట్లను సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, కొప్పుల రఘుపతి జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ దావుద్, మండల కార్యదర్శి చిటపట రమేష్ నాయకులు వసంత నాగయ్య రవి కృష్ణ తదితరులు పరిశీలించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యుడు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మాజీ ఎంపీ మిడియం బాబురావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డి, మచ్చ వెంకటేశ్వర్లు రానున్నారు. ముందుగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి సీపీఐ(ఎం) సభా వేదిక వరకు రాష్ట్ర నాయకులు ర్యాలీగా రానున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జిల్లాలో పేరుకుపోయిన సమస్యలపై, జిల్లా అభివృద్ధిపై నాయకులు చర్చించనున్నారు.

గూడు కోసం పోరు...



తల దాచుకునేందుకు జాగాలేని నిరుపేదల కోసం ములుగు జిల్లాలోని పస్రా, వెంకటాపురం, వాజేడు మం డలాల్లో పోరాడింది సీపీఐ(ఎం), ప్రజాసంఘాలు. పస్రా పంచాయతీలో 8ఎకరాల భూమిలో 100 కుటుంబాలతో 575మందికి గూడు కల్పించింది. వాజేడు మండలం ఉల్లకట్ట వద్ద 50 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 650 నిరుపేదలకు నిలువ నీడ కల్పించేలా పోరాడింది. గుడిసెల పోరాటానికి మాజీ ఎంపీ మిడియం బాబురావు ఆ ధ్వర్యంలో గుడిసెవాసులకు హక్కు పత్రాలు కల్పించా లని 2500మందితో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధ ర్నాలు చేపట్టారు. కరెంటు, తాగునీరు, రోడ్లు వంటి మౌ లిక వసతులు కల్పించాలని ఏఐఏడబ్ల్యూ. అఖిలభారత కార్యదర్శి బి వెంకట్ నాయకత్వంలో టీఏజీఎస్, ఏఐఏ డబ్ల్యూ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో 400మంది గిరిజనులతో ఏటురునాగారం ఐటీడీఏను ముట్టడించారు.

కూలీల పక్షాన పోరాటాలు..


పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కూలీ రేటు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆ ధ్వర్యంలో వెంకటాపురంలో 80గ్రామాలకు చెందిన కూ లీలు 22రోజులపాటు, ఏటూర్‌నాగారంలో 9రోజులు, వాజేడులో నాలుగు రోజులు కూలీలు కూలీ పనులు మా నేసి పోరాటం చేశారు. ఇది కూలి రేటు పెంచుకునేం దుకు సహాయపడింది.

తునికాకు బోనస్ కోసం పోరు..

ఏజెన్సీలో గిరిజనులకు, గిరిజనేతరులకు వేసవి పం టగా తునికాకు లాభసాటిగా ఉంటుంది. తునికాకు కార్మి కులకు రావాల్సిన బోనస్‌ను ప్రభుత్వం చెల్లించడంలో నిర్లక్ష్యం వహించింది. ఈ నిర్లక్ష్యానికి నిరసనగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏటునాగారం, గోవిందరావుపేట, వెంకటాపురం, వాజేడు మండలాల్లోని అటవీశాఖ కార్యాలయం ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిం చారు. దాని ఫలితమే కార్మికులకు బోనస్ సొమ్ములు వచ్చేలా చేసింది.

ఎకరాకు రూ.21 లక్షలు !

స్పందించిన ప్రభుత్వం



నవతెలంగాణ-భూపాలపల్లి

మంచిర్యాల, వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే 163 భూనిర్వాసితులకు గుడ్ న్యూస్ వచ్చింది. హైవే కోసం సేకరిస్తున్న భూములకు మార్కెట్ ధర అనుగుణంగా పరిహారం అందనుంది.2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం పొందిన వారికి ఆ తర్వాత ఆర్బిట్రేషన్ ద్వారా ఎకరానికి రూ.21 నుండి 28లక్షలకు పైగా చెల్లించనున్నట్టు అధికారులు చెబుతున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే 163లో భాగంగా మంచిర్యాల నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీదుగా వరంగల్ వరకు నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణకు సైతం ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. దీంతో హైవేల కోసం భూములు కోల్పోతున్న రైతులు ఆనందించాల్సిందే. అయితే రైతుల ఆందోళనలతో ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం పెంచేందుకు సుముకత వ్యక్తం చేసింది. ముందుగా 2013 భూసేకరణ చట్టం ప్రకారం మంజూరైన పరిహారాన్ని రైతులు తీసుకోవాలి. తర్వాత ఆర్బిట్రేషన్ కోసం వచ్చిన అప్లికేషన్లను పరిశీలించి మెరుగైన పరిహారం చెల్లించనున్నారు. గవర్నమెంట్రేటులో మార్పు చేయడం, నోటిఫికేషన్ రిలీజ్ చేసినప్పటి నుంచి 9 పర్సెంట్ ఇంట్రెస్ట్ కలుపుకొని ఎకరానికి రూ.21 లక్షల నుంచి రూ.28 లక్షల వరకు చెల్లించనున్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే 163 భూసేకరణ పరిహారం పెంపు !

నెరవేరిన రైతుల డిమాండ్..

జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములు కోల్పోతున్న రైతులు మార్కెట్ ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఎకరానికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల లోపే పరిహారం వస్తోంది. ఈ గ్రామాల్లో మార్కెట్ ధర రూ.20 లక్షలకు పైనే ఉంది. దీంతో రైతులు పరిహారం పెంచాలని, ఎకరాకు రూ.30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలుమార్లు సర్వే పనులను అడ్డుకోవడమే కాకుండా కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు చేపట్టారు. ఈ క్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు న్యాయం జరిగే విధంగా చొరవ చూపడంతో పరిహారం పెంపుతో రైతుల డిమాండ్ నెరవేరింది.

జిల్లాలో 325 ఎకరాలు సేకరణ...

గ్రీన్ ఫీల్డ్ హైవే 163 మంచిర్యాల నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీదుగా వరంగల్ వరకు నిర్మించనున్నారు. ఇది జిల్లాలో 24.6 కిలోమీటర్లు కొన సాగుతుంది. దీనికోసం జిల్లాలోని టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లోని 14 గ్రామాల్లో 450 మంది రైతుల నుండి 325 ఎకరాల భూసేకరణ చేపట్టారు. ఇప్పటికే 196 మంది రైతులు పరిహారం తీసుకున్న తరువాత, కలెక్టర్‌కు అరేబిట్రేషన్ కోసం దరఖాస్తు చేసి మరింత పరిహారం పొందడం జరిగింది.

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి రైతులు సహకరించాలి

గ్రీన్ ఫీల్డ్ కారిడార్ హైవే నిర్మాణానికి రైతులందరూ సహకరించాలి. హైవే కింద భూమి కోల్పోతున్న రైతులు పరిహారం విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి గాను ఆయా జిల్లాలో భూసేకరణపై అధికారులు 2019లో సర్వే నిర్వహించాం. ఈ విషయంపై రైతులకు పలుమార్లు అవగాహన కల్పించగా, కొంతమంది రైతులు ముందుకొచ్చారు. వారికి పరిహారం చెల్లించాం. నాగ్‌పూర్ నుండి విజయవాడ వరకు గల హైవేకు కలిపేందుకు మార్గమధ్యలోని మంచిర్యాల నుండి వరంగల్ వరకు గ్రీన్ ఫీల్డ్ కారిడార్ హైవే నిర్మాణానికి కసరత్తు ప్రారంభించాం. ఇందులో భాగంగా వరంగల్ నుండీ మంచిర్యాల జిల్లా వరకు మొత్తం 112 కిలోమీటర్లకు గాను మంచిర్యాల జిల్లాలో 25.5 కి.మి, పెద్దపల్లి జిల్లాలో 38కి.మి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 24.6కి.మి, వరంగల్ జిల్లాలో 23.8 కి.మి మేర భూమిని అధికారులు గుర్తించారు. జయశంకర్ భూపాలపల్లి ఆర్డీఓ స్థాయిలో ఒక్కో ఎకరానికి రూ.3.5లక్షల నుండి రూ.6.5 లక్షల వరకు ఉంటుంది. ఆ తరువాత కలెక్టర్‌కు ధరఖాస్తు చేసుకుంటే రూ.21 లక్షల నుండి రూ.28 లక్షల వరకు పరిహారం వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఆయా గ్రామాలకు చెందిన బాధిత రైతులు పరిహారం పొందారు. ఈ విషయాన్ని గ్రహించి మిగతా రైతులు కూడా ముందుగా డివిజనల్ స్థాయిలో ఉన్న పరిహారం పొందిన తరువాత మరోమారు కలెక్టర్‌కు అరేబిట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకుని పరిహారం పొందాలి. రైతులందరు సహకరిస్తే సర్వే చేసిన భూమి స్వాధీనం చేసుకుని, తొందరలోనే నేషనల్ హైవే అథారిటీకి అప్పగిస్తాం. భూములు కోల్పోతున్న వారికి భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లిస్తున్నాం. తర్వాత ఆర్బిట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి రూ.21నుండి రూ.28 లక్షల వరకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. చెట్లు, బోర్లు, పైపులు, ఇతర నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా పరిహారం కోసం దరఖాస్తు చేసుకోవాలి.



భూపాలపల్లి ఆర్డీఓ మాలోతు మంగిలాల్



క్రీడలతో మానసికోల్లాసం : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

క్రీడలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడా పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌తో కలసి క్రికెట్ టాస్ వేసి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. కలెక్టర్ క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి అలరించారు. ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఈ నెల 1వ తేది నుండి 8వ తేదివరకు క్రీడలు నిర్వ హించడం జరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తి కనబర్చాలన్నారు. సీఎం కప్ పోటీలు గ్రామపంచాయతీల పరిధిలో 7, 8వ తేదీల్లో, మండల పరిధిలో 10నుండి 12 వరకు, జిల్లా పరిధిలో 16 నుండి 21 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రీడాకారులు ఆన్‌లైన్ రెజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అనంతరం బండారుపల్లిలోనిమోడల్ స్కూల్‌లో కబడ్డీ, ఏటూర్‌నాగారంలో హ్యాండ్ బాల్ క్రీడలలో తంగేడు మైదానంలో క్రికెట్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. జిల్లా క్రీడల అధికారి ఇంచార్జీ తుల రవి, క్రికెట్ కొచ్ ఇన్‌చార్జి సందీప్ పైడిమల్ల, కబడ్డీ కోచ్ పి.జనార్ధన్, హ్యాండ్ బాల్ కోచ్ కుమార స్వామి, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'మహాలక్ష్మి'తో మహిళలకు కోట్ల రూపాయల ఆదా

జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్

నవతెలంగాణ-ములుగు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు కోట్లాది రూపాయలు ఆదా చేసుకున్నారని జిల్లా గ్రంథా లయ చైర్మన్ బానోత్ రవిచంద్ర అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగం గా ములుగు బస్టాండ్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి వరంగల్ -2 డిపో మేనేజర్ జ్యోష్ణతో కలిసి పాల్గొని మాట్లాడారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం వినియోగించు కోవడం ద్వారా రూ.3856.40 కోట్ల రవాణా చార్జీలను ఆదా చేసుకున్నారని అన్నారు. మంత్రి సీతక్క చొరవతో ఏటూరునాగారం బస్ డిపో మంజూరు కావ డమే కాకుండా ములుగు జిల్లా కేంద్రంలో రూ.2కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని అన్నారు. మంగపేట మండల కేంద్రంలో బస్‌స్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

సుమారు రూ.20లక్షల విలువైన సొత్తు స్వాధీనం : జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను రెస్ట్ చేసి, వారి నుండి మొత్తం రూ.20లక్షల5వేల800 విలువైన సొత్తును ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలిస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా గాంధీనగర్‌కు చెందిన తాడికొండ స్వామి చరణ్, ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని గ్రామానికి చెందిన కురాసేనగా ఈశ్వర్ , మహారాష్ట్ర గడ్చిరోలి సిరంచ స్వగ్రామమైనప్పటికీ, మంచిర్యాల జిల్లా రాజీవ్ నగర్ లో నివాసం ఉంటున్న పనేం రాజేశ్‌ను అరెస్టు చేశారు. నిందితుల నుండి రూ.13లక్షల84వేల విలువైన 17.3 తులాల బంగారు ఆభరణాలు, 83 తులాల వెండి ఆభరణాలు, ఆరు ద్విచక్ర వాహనాలు 1 ఎల్ఈడి టీవీ, 1 సెల్ ఫోన్ మొత్తం విలువ 20లక్షల80వేల వరకు ఉంటుందని తెలిపారు.

కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో 27-10- 2024న రాత్రి సమయంలో దొంగతనం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కాటారం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గంగారం ఎక్స్ రోడ్ వద్ద సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్ దగ్గర రాజురా గ్రామం, ఘనపురం మండలంలోని చెల్పూర్, కొయ్యూర్ గ్రామం, హన్మకొండ సుబేదారి, మంథనిలోని గుంజమడుగు, పసరా, కాటారం, పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ దొంగతనాలకు పాల్పడ బంగారు, వెండి ఆభరణాలను , మోటర్ సైకిళ్లను రాత్రి పూట దొంగిలించేవారు. దొంగిలించిన సొత్తును అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. కాటారం మండలం శంకరంపల్లి లో దొంగతనం చేసిన సొత్తును, చోరీ చేసిన రెండు బైక్ లపై ముగ్గురు నిందితులు ములుగు జిల్లా పస్రాలో దొంగిలించిన సొత్తు, బైక్‌లు అమ్మడానికి వెళుతుండగా కాటారం సీఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై అభినవ్, సిబ్బంది ఆధ్వర్యంలో మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు నిందితులు పట్టుబడ్డారు. వారిని విచారించగా నేరాలను అంగీకరించారు. కేసు చేదించిన డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కాటారం ఎస్సై అభినవ్, అడివి ముత్తారం ఎస్సై మహేందర్, క్లూస్ టీం ఇన్‌స్పెక్టర్ రాజకుమార్, సిబ్బంది శీను, లక్ష్మిరాజ్, హరి, హరీష్, ప్రసాద్, జగన్, లవన్, ఐటీ కోర్ వేణు, హెూంగార్డులు తిరుపతి , రాజయ్య ఐటీ కారు వేణును ఎస్పి అభినందించి నగదు అందజేశారు.

బాలల హక్కులపై అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని చల్వాయి జెడ్‌పిహెచ్‌ఎస్‌లో గురువారం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ, ములుగు. ఆధ్వర్యంలో గురువారం బాలల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు చంద్రరెడ్డి మాట్లాడుతూ బాలలు విద్యార్థి దశలో మంచి అలవాట్లు, మంచిగుణాలు అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటిని సాధించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27,28న సీపీఐ(ఎం) మహాసభలు

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఈ నెల 27,28తేదీల్లో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో మహా సభల కరపత్రం ఆవిష్కరించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 27న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు. బహిరంగసభకు పార్టీ శ్రేణులు ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ సాగుతో భూసారం పెంపు

నవతెలంగాణ-లింగాలఘనపురం



రైతులు సేంద్రీయ పద్దతిలో వ్యవ సాయ సాగు చేయడం నాణ్యమైన పంట దిగుబడితో పాటు భూసారం పెరుగుతుందని ఏఓ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ మృతిక దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని బండ్లగూడెం, కుందారం, సిరిపురం, వనపర్తి, గ్రామాల్లో రైతు వేదికలలో రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి, సేంద్రీయ వ్యవసాయం చేయాలని సూచించారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు లయన్ గాదె నర్సింహులు అధ్యక్షతన క్లబ్ పూర్వ జోన్ చైర్మెన్ లయన్ కర్రే కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారంతో స్థానిక వీవెర్స్ కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్స్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పుట్టిన జరుపుకుంటున్న పూర్వ జోన్ ఛైర్మన్ కర్రే కృష్ణను రీజియన్ చైర్మన్ లయన్ రవీందర్‌రెడ్డి అభినందించారు.అనంతరం సూర్య క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పూర్వ రీజనల్ ఛైర్మన్ శ్రీరామ్, శ్రీనివాస్, జోన్ చైర్మన్లు ఫజ్జూరి జయహరి, రంగరాజు, ప్రవీణ్‌కుమార్, కోశాధికారి, బండ బిక్షపతి, పూర్వ అధ్యక్షులు కామిని శ్రీనివాస్‌బాబు మినుకూరి మహేందర్‌రెడ్డి, బైరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా సమ్మిళిత విద్య కో ఆర్డినేటర్ బొనగిరి నర్సింహరావు పాల్గొని మాట్లాడుతూ జీవితంలో మార్పునకు నాంది పలకాలని, సదరన్ సర్టిఫికెట్లను పొంది, పదో తరగతి ఉత్తీర్ణత సాధించి, ప్రభుత్వం అందించే సౌకర్యాలను ప్రతి ఒక్కరిని చేరేలా చేసి ఉన్నత భవిష్యత్తును పొందాలని కోరారు. మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి మాట్లాడుతూ దివ్యాంగుల చట్టాలపై అవగాహన కల్పించి, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి అవకాశాన్ని వారికి అందేలా చూడాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులలో దివ్యాంగులు అందరు వలె ముందు ఉన్నారని వారు ఆత్మవిశ్వాసంతో ఎన్నో గొప్ప విజయాలను సాధించారని వారిని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ మాట్లాడుతూ తాము ఎవ్వరికీ తీసిపోమని నిరూపిస్తూ దివ్యాంగులు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని, పుట్టుకతోనే దివ్యాంగులుగా ఉన్నవారు సమాజంలో అందరిలా సుఖాలను అనుభవించలేరని, వారికి చేయూతనిచ్చి మనోధైర్యం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి,ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానంచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్పెషల్ ఎడ్యుకేటర్ గోపగోని సంధ్య, శివగారి కరుణ,కేర్ గీవర్ జన్నుమైన రేణుక ,పాలెపు విజయ, మచ్చ చిరంజీవులు, మహమ్మద్ యూసఫ్ పాషా,తాటేపల్లి పద్మ,ఆవుల అమర్నాథ్, గూడ నాగరాణి, తెజావత్ శ్రీనివాస్, నాగవెల్లి అనిత, మారోజు కవిత శ్రీ ,పుప్పాల సుమలత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా రాంబాబు ఎన్నికపై హర్షం

సన్మానించిన రాజవరం కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా ఎన్నికైన రఘునాథపల్లి మండలం మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబును చిల్పూర్ మండలం రాజవరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జిల్లా నాయకులు మారెపల్లి శ్యాం కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు కారం ఎల్లయ్య ఎడ్ల వెంకటయ్య, ఎడ్ల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రానికి చెందిన, సీనియర్ నాయకులు కుంటి లక్ష్మయ్య మరణించారు. గురు వారం స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య లక్ష్మయ్య పార్థివదేహంపై పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుంటి లక్ష్మయ్య మృతి చెందగా గురువారంకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'పెద్ద యాదగిరిగౌడ్ మృతి'

నవతెలంగాణ-జనగామ

జనగామ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ సలహాదారు, సీనియర్ నాయకులు జనగామ పట్టణ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, గోపా వ్యవస్థాపక సభ్యుడు పాముకుంట్ల పెద్ద యాదగిరి గౌడ్ (82) వయోభార సమస్యలతో గురువారం తెల్లవారుజామున హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతు మరణించారు. జనగామ పట్టణంలోని మహంకాళి స్ట్రీట్‌లో వారి స్వగృమంలో వారి భౌతికకాయాన్ని సందర్శనార్థం కుటుంబ సభ్యులు ఉంచారు.



గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న పరశురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రేముల యాదగిరి, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య, గోప జిల్లా అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు, గోపా, కల్లు గీత, గౌడ సంఘాల నాయకులు పాంజాల అశోక్, రమేశ్, రామక ష?, మార్య ఉపేందర్, పాముకుంట్ల కృష్ణమూర్తి , గంగాపురం మహేందర్, మెరుగు బాలరాజు, నామాల శ్రీనివాస్, బైరగోని శ్రీనివాస్, పట్టణ నాయకులు దూలం సత్తయ్య పాముకుంట్ల మధు ఆలేటి నరేందర్, రంగు వెంకటయ్య సురుగు మాధు దూడల సిద్ధయ్య, గోపగోని సుగుణాకర్, బొల్లె పెళ్లి విశ్వనాథ్ కుర్రముల కుమారస్వామి బత్తిని నరసింహులు, పెదగోని అంజనేయులు, బబ్బూరు లక్ష్మీనారాయణ, జీడికల్ రమేశ్ నివాళులర్పించారు. యాదగిరి అంతిమ యాత్రలో బంధు మిత్రులు, గౌడ సాంఘాల నాయకులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లు మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

నవ తెలంగాణ జనగామ

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ట్రాన్స్ జెండర్‌ల కోసం తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్‌లను ట్రాన్స్ జెండర్‌లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ అన్నారు. గురువారం, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ట్రాన్స్ జెండర్లు ఏమైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే ఈ మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను వినియోగించుకోవాలని కోరారు. ప్రతి గురువారం ఈ క్లినిక్ నడుస్తుందని తెలిపారు. అదే విధంగా ట్రాన్స్ జెండర్లు గుర్తింపు ఐడీ కార్డులు లేనివారు దరఖాస్తు చేసుకొని, పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డీ. ఫ్లోరెన్స్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. రవీందర్, సిడిపిఓ రమాదేవి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ చింతకింది రాజు, సదానందం, మైత్రి ట్రాన్స్ క్లినిక్ స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, డాక్టర్ అచ్యుత, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులపై చర్యలేవీ ?

11గంటలైనా తెరుచుకోని ప్రభుత్వ కార్యాలయాలు

బయోమెట్రిక్ విధానం పాటించడం లేదు

విధులకు ఆలస్యంగా వస్తున్న అధికారులు

పట్టించుకోని ఉన్నతాధికారులు

నవతెలంగాణ-జనగామ





జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది సమయపాలన పాటించడం లేదు.జిల్లా కలెక్టరేట్ తో పాటు ఆర్డీవో, తహసిల్దార్, ఎంపీడీవో తదితర ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే సిబ్బందితో సహా అధికారులు అప్ అండ్ డౌన్లతో విధులకు హాజరవుతూ కాలం గడిపి వేస్తున్నారు.ఈ కార్యాలలో పనిచేసే అధికారులు సిబ్బంది 90శాతం పైగా వరంగల్, హనుమకొండ, హైదరాబాద్ ఇతర ప్రాంతాలలో నివసిస్తూ జనగామ జిల్లాలోని ఆయా శాఖల ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్నారు. అధికారులతో పాటు సిబ్బంది కూడా పనిచేసే స్థానిక ప్రాంతాలలో నివాస ఉండాలని నిబంధనలనున్న పట్టించుకోవడం లేదు. కార్యాలయానికి వచ్చామా... హాజరు రిజిస్టర్‌లో సంతకం చేసామా... వెళ్లామా.. అనే తప్ప చిత్తశుద్ధితో అధికారులు పనిచేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గురువారం ఉదయం 'నవతెలంగాణ' పరిశీలనలో తెలిసిన విషయాన్ని బట్టి అధికారులు సకాలంలో విధులకు హాజరు కావడం లేదని తెలుస్తుంది.

ఉదయం 11దాటినా తెరుచుకోని కార్యాలయాలు-విధులకు హాజరు గాని సిబ్బంది

ఉదయం 11గంటలైనా జనగామ ఆర్డీవో కార్యాలయం తలుపులు తెలుసుకోలేదు. జనగామ ఎంపీడీవో కార్యాలయంతో పాటు జెడ్పి కార్యాలయంలో తలుపులు కు తాళాలు తీసినప్పటికీని సిబ్బంది ఎవరు హాజరు కాలేదు. జిల్లా కలెక్టరేట్లోని ఆయా శాఖలలో తలుపులు తెలిసినప్పటికిని ఆయా శాఖలకు చెందిన సిబ్బంది అధికారులు ఎవరు విధులకు హాజరు కాలేదు. కలెక్టరేట్లో 11గంటలైన జిల్లా పరిశ్రమల కార్యాలయం తెచ్చుకోలేదు. ఎస్సీ డెవలప్మెంట్ అధికారి కార్యాలయం, జౌళి శాఖ, జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం, కమర్షియల్ టాక్స్ ఆఫీస్, జిల్లా విద్యా శాఖ కార్యాలయం, ఆర్అండ్‌బీ తదితర శాఖ జిల్లా కార్యాలయాల ఉద్యోగులు హాజరు కాక వారి వారి కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.ఆయా సమస్యల కోసం కార్యాలయాల వద్దకు వచ్చే ప్రజలు వారి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ తంతు ఒకరోజే కాదు ప్రతిరోజు ఇదే పరిస్థితి నెలకొందని విమర్శలు కలెక్టరేట్లో ఉంది. ఆయా శాఖల కార్యాలయంలో పనిచేసే అటెండర్లు ఉదయం 10:30 గంటలకు వచ్చి తలుపులకు తాళాలు తీసి తెలిసి పెడతారు. ఆయా కార్యాలయాల్లో పనిచేసే క్లర్కులు, సీనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది అధికారులు మాత్రం రావడానికి ఉదయం 11 గంటలు దాటుతుందని చెప్పవచ్చు.

బయోమెట్రిక్ నిబంధన ఉల్లంఘన..

ఉద్యోగుల సమయపాలన కోసం ప్రభుత్వంఅన్ని ప్రభుత్వ కార్యాలయాలలో బయోమెట్రిక్ విధానాన్ని తీసుకువచ్చింది. కానీ నేడు ఏ ప్రభుత్వ కార్యాలయాలలో కూడా అది కనిపించడం లేదు. బయోమెట్రిక్ విధానం ద్వారా ఉద్యోగులకు ఇబ్బంది కలుగుతుందని, దానిని వాడడం పూర్తిగా మానేశారు. ఉదయం ఉద్యోగి హాజరు కాగానే బయోమెట్రిక్ ఇవ్వడం, సాయంత్రం కార్యాలయం నుండి వెళ్లే ముందు మరోసారి బయోమెట్రిక్ చేయవలసి ఉంది. కానీ ఈ నిబంధనను ఏ ఒక్కరు కూడా పాటించడం లేదు.

సొంత పనులకు ప్రాధాన్యత..

ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యతలను మరచి ప్రవర్తిస్తున్నారు. సంత పనులు చూసుకుని ఆ తరువాతనే ఆలస్యంగా విధులకు హాజరవుతున్నట్లుగా తెలుస్తుంది.అయినప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్, ఇద్దరు అదనపు కలెక్టర్ల పర్యవేక్షణలో ఉండే కలెక్టరేట్‌లోని ఆయా శాఖల కార్యాలయంలో ఉద్యోగులు ఆలస్యంగా వస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం దారుణమని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఆలస్యంగా రావడం ఏ కాదు ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా విధ్యులకు గైరాజరైన సంఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయని చెప్పడానికి పాలకుర్తి మండల కేంద్రంలోని వైద్యాధికారి గైరాజరి ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. గతంలో జిల్లా కలెక్టర్ జిల్లాలోని వడిచెర్ల ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించేందుకు వెళ్లినప్పుడు ఎలాంటి సెలవు పత్రం లేకుండా ఉపాధ్యాయుడు విధులకు గైరాజరైనట్లుగా గుర్తించారు.

సమయపాలన పాటించని అధికారులపై చర్య తీసుకోవాలి

విధులకు సమయపాలన పాటించని ప్రభుత్వ ఉద్యోగులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. ప్రజాధనంతో వేతనాలు తీసుకునే ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి. ఉదయం 11గంటల తర్వాత కార్యాలయాలకు హాజరై సా యంత్రం నాలుగు గంటల లోపే ఇంటికి వెళ్లి పోయే పరిస్థితి జిల్లాలో ఉంది. తమ పనిని తప్పించుకు నేందుకు సమయపాలన పాటించని ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలి.

సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు విజేందర్

జిల్లా గ్రామీణ పట్టణ అభివృద్ధి శాఖలోని..

భూకుంభకోణం డబ్బులను రికవరీ చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకారెడ్డి

కలెక్టరేట్ ఎదుట మహిళల ధర్నా

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా గ్రామీణ పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని డ్రాక్రా గ్రూపు జిల్లా సమైక్యలో భూమి కొనుగోలు విషయంలో జరిగిన కుంభకోణం డ్వాక్రా మహిళల డబ్బులను రికవర్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి డిమాండ్ చేశారు. అవినీతి అధికారులను సస్పెండ్ చేసి డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన గురువారం మహిళలు స్థానిక కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాల్లో మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. జనగామ డిఆర్డిఏ కార్యాలయం కేంద్రంగా జనగామ మండలం వెంకిరాల గ్రామంలో కొందరు అవినీతి అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ గ్రామం మాజీ వీఆర్వో, సర్పంచ్ కీర్తి లక్ష్యం నరసయ్యలు కలిసి అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. ఆ గ్రామంలో సర్వేనెంబర్ 233./ సి1/1/12/2 233/-1/2/2 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమి అయితే ఈ భూమిని తిరిగి ప్రభుత్వానికి అమ్మి డబ్బులు కాజేసిన ఘరానా మోసగాళ్లు వీళ్లని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన అధికారులను ఉద్యోగాల నుండి తొలగించి, ఇందులో సంబంధం ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వ్యక్తులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి డబ్బులు రికవరీ చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.భూమి కొనుగోలు విషయంలో అవినీతికి పాల్పడ్డ అధికారులను, రెవెన్యూ గ్రామీణ అభివృద్ధి అధికారులను సర్వీస్ నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. భూ కుంభకోణంలో కాజేసిన రెండుకోట్ల35లక్షల రూపాయలను తక్షణమే రికవర్ చేసి జిల్లా మహిళా సమైక్యకు ప్రభుత్వమే భూమిని కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సమైక్య ద్వారా చెక్కులు పొందిన 21మందికి అక్రమ అవినీతిదారులపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు.సర్వే నెంబర్ 233, 234-నెంబర్లలో సీలింగ్ భూమి, పట్టా భూమి ఎంత ఉన్నది ఎవరెవరికి ఎంత అసైన్డ్ భూమి చేయబడింది అని గుర్తించి హద్దుల ప్రకారం పేదలకు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మిగులు భూమిని భూమిలేని ఆ గ్రామంలో ప్రజలకు పంచాలని కోరారు. లేనియెడల ఆందోళనలు, పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషషేక్‌కి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ డబ్బులు రికవరీ చేస్తున్నామని, ఈ అవినీతిలో సంబంధం ఉన్న అధికారుల, ఇతరులపై క్రిమినల్ కేసులు పెడుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఈర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, పొత్తుకునూరి ఉపేందర్, బోడ నరేందర్, ఎండి అజారుద్దీన్, మునిగల రమేష్, నాయకులు బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, బూడిది అంజమ్మ, చీర రజిత, గుండె మల్లేష్, మేడ ఆనందం, గంగరబోయిన మల్లేష్‌రాజ్, బండ సౌందర్య, పోతుకునూరి కనకాచారి, అజ్మీర సురేష్ నాయక్, నిర్మల, కర్రె మమత, శిరీష, శ్రీలత, హరి చరణ, కవిత, స్వప్న, నరసింహస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

యువ నాయత్వం కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం

8న నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన యువ నాయకత్వం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజాపాలన,ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 8న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ వేదికగా నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చి ఏడాది పూర్తయిన తరుణంలో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం సాధించిన విజయాలను గ్రామ గ్రామాల్లో విస్తృతంగా పార్టీ శ్రేణులు ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల పసలేని విమర్శలను, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రతీ గ్రామంలో 25మందికి తగ్గకుండా హాజరై జయప్రదం చేయాలని కోరారు.అనంతరం భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించినకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఇల్లందుల విజయ్, స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షులు రాపోలు శివచరణ్ రెడ్డి, చిల్పూర్ మండల అధ్యక్షులు ఇసురం క్రిష్ణ, జాఫర్‌గడ్, మండల అధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి షేక్ జానీపాషాలను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి, శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్ చందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదే వెంకన్న, పోలేపల్లి రంజిత్ రెడ్డి, లింగాజీ, యువ నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, మండల అధ్యక్షులు శిరీష్‌రెడ్డి, చిల్పూర్ మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, భేతి రత్నాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు ఉపయోగం

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ



ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం మహిళా ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. గురువారం, ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జనగామ డిపోలో నిర్వహించిన కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని, డిపో ఆవరణలో పూలమొక్కను నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల్లో భాగంగా మొదటిగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం మహిళా ప్రయాణికులకు చాలా ఉపయోగకరంగా ఉందని, దీంతో వారికి ప్రయాణ ఖర్చులు ఆదా అవుతుందని చెప్పారు. ఆ డబ్బులు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసి అధికారులు, సిబ్బంది సేవలను ప్రశంసించారు. ఈ ఉచిత బస్సు పథకం వల్ల మహిళా ప్రయాణికుల సంఖ్య 65 శాతానికి పెరిగిందని, తద్వారా ఆర్టీసికి అధిక ఆదాయం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ ఎస్. స్వాతి, ఏసీపీ పార్థసారథి, సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది, డిపో ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

సిఐటీయు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిఐటీయు జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు కోరారు. ఈ మేరకు గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో డిపిఓ కార్యాలయంలో గురువారం స్థానిక కలెక్టరేట్లో డిపిఓ స్వరూపకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు 2011జనాభా ప్రాతిపదికన 500జనాభాకు ఒకరి చొప్పున గ్రామపంచాయతీ సిబ్బంది పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సమంజసం కాదన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు పరంజ్యోతి వెంకన్న రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

జీడికల్ దేవాలయానికి 4లక్షల87వేల ఆదాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో కొలువైన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు ద్వారా 2లక్షల77వేల 299రూపాయలు,ఆలయంలో కొబ్బరికాయ విక్రయాలు వేలం పాట ద్వారా2లక్షల10వేల రూపాయలు ఆదాయం వస్తోందని ఈఓ వంశీ, దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి తెలిపారు. కార్తీక మాసం బ్రహ్మోత్సవాల్లో భాగంగా వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు పెడుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో దేవదాయ శాఖ సూపర్ వైజర్ వెంకటలక్ష్మి, దేవస్థానం డైరెక్టర్‌లు శ్రీధర్ రెడ్డి, లక్ష్మీనర్సింహులు, శ్రీశైలం, వెంకన్న, వెంకటేశ్వర్లు, అర్చకులు భార్గవ చార్యులు, కృష్ణమాచార్యులు శ్రీనివాస్ చార్యులు, సిబ్బంది మల్లేశం, భరత్ పాల్గొన్నారు.

వైద్యాధికారులకు ఇంటర్వ్యూ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

క్వాలిటీ మేనేజర్, ఏపీడమలాజిస్ట్ పోస్టుల కొరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ జనగామ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో భర్తీ కానీ క్వాలిటీ మేనేజర్ (01) ఏపీడమలాజిస్ట్ (01) పోస్టుల కొరకు అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ నందు వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీచేయుటకు అర్హులైన అభ్యర్థులు తేది 09-12-2024 రోజున బుధవారం ఇంటర్వ్యూ నిర్వహించనైనది. అనుభవము గల అర్హులైన అభ్యర్థులు అన్ని విద్యార్హత ధృవ పత్రాలతో తేది: 09-12-2024 రోజున, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, జనగామ నందు మధ్యాహ్నం 02:30 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కాగలరని సూచించారు.

గోపా పటిష్టతకు కృషి చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

గోపా పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గోప జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులుగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గోపా మండల సర్వ సభ్య సమావేశం కుర్రెముల మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోపా నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా వడ్డిచెర్ల గ్రామానికి చెందిన అంబాల వీరస్వామిగౌడ్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కుర్రెముల రమేష్ గౌడ్, కోశాధికారిగా మందపురం ఉపేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడుగా బూడిద సదానందంగౌడ, తాటిపాముల రమేష్‌గౌడ్, కార్యదర్శులుగా గుర్రం యాదగిరిగౌడ్, దూసరి సోమ నర్సయ్యగౌడ్, కార్యవర్గం సభ్యులుగా దూసరి యాకస్వామి, మేకపోతుల నర్సింహ్మరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని లక్ష్మీ నారాయణ పురం గ్రామానికి చెందిన మద్దికుంట్ల వెంకటేష్‌కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గురువారం పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు చిదురాల శ్రీనివాస్ మృతుడి కుటుంబానికి 25కిలోల బియ్యాన్ని అందించి మానవతా ద కృథాన్ని చాటుకున్నాడు. తన తరపున నాయి బ్రహ్మణ సంఘం మండల నాయకులు జంపాల రాజు, మద్దికుంట్ల స్వామిలు మృతుడి కుటుంబ సభ్యులకు బియ్యాన్ని అందించారు.

సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణ శివారు కాలనీలు స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని మహబూబాబాద్ సీపీఐ(ఎం)వన్ టౌన్ శాఖ కార్యదర్శి రావుల రాజు అన్నారు. గురువారం సుందరనగర్ శాఖ సమావేశం సయ్యద్ ఉస్మాన్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశాన్ని ఉద్దేశించి రావుల రాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా ప్రజల స్థానిక సమస్యలు మారలేదని అందులో భాగంగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న సమస్యలపై సర్వేలు నిర్వహించి ప్రజా పోరాటాల వల్లనే స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏరియా వన్ టౌన్ కమిటీ నాయకులు వీరనేని సుధాకర్, ఎండి పాషా, మల్లేశం, పటే రూపేందర్, గుండగాని లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- మరిపెడ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని మరిపెడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిని విజయ, మండల విద్యాశాఖాధికారి అనితాదేవిలు అన్నారు. గురువారం మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని విద్యాశాఖ అధికారి మండల స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 7, 8 తేదీలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలో 10, 11, 12 తేదీలలో ఆటల పోటీలు నిర్వహిస్తారన్నారు. వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జె.రాజకుమారి జి.రమాదేవి, పి.శ్రీకాంత్, రవి, రవీందర్, శ్రీహరి, బి.స్వప్న బి.శ్రీలత, జ్యోతి కె.రాంబాబు, శ్రీనివాస్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్

నవతెలంగాణ -మరిపెడ

రాష్ట్రంలో రైతాంగానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, కౌలు రైతుల వాగ్దానం అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతున్నదని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్ అన్నారు. మండలంలోని గుండెపూడి గ్రామంలో ఐకేపీ సెంటర్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పట్ల రైతాంగంలో వ్యతిరేకత ప్రారంభమైందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వివరించారు. దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని, వడ్ల కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలు కేంద్రాలను సీసీఐ పెంచాలని, తేమ పేరుతో రైతాంగానికి నష్టం చేయవద్దన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు సంఘం గ్రామ కార్యదర్శి అల్లి శ్రీనివాస్‌రెడ్డి, యామిని నారాయణ, రాజశేఖర్, వెంకట్‌రెడ్డి, ఎల్లమ్మ, రమేష్, అశోక్, వెంకన్న, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా విజయ్‌నాయక్ ఎన్నిక

నవతెలంగాణ- మరిపెడ



ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బుధవారం వెలువడిన ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మరిపెడ మండలం వీరారం (బాల్యతండా) గ్రామం జరుపుల తండాకు చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు జరుపుల విజయ్ నాయక్ గెలుపు పొందినట్లు ఆయన తెలిపారు. గురువారం ఈ సందర్భంగా విజయ్‌నాయక్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క యువ ఓటర్లకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు తొర్రూరు మున్సిపల్ పాలకమండలి సమావేశం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం ఈనెల 6న(నేడు శుక్రవారం) ఉదయం 11 గంటలకు పురపాలక సంఘం సాధారణ సమావేశం చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసినట్లు గురువారం మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ తెలిపారు. ఇట్టి సాదారణ సమావేశానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యులు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, కౌన్సిలర్లు అందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ కోరారు.

ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం అన్నారం గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బండి దర్గయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గోడిసెల వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేర్చాలని డిమాండ్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆర్ గ్యారెంటీలే ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని హితవు పలికారు. రాబోయే రోజుల్లో హామీల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో చూర్ణ ఉప్పలయ్య, దూడపాక మల్లయ్య, దాసరి వెంకన్న, వల్లూరి శ్రీకాంత్, కూతాటి నరసయ్య, దూడపాక ఉప్పలయ్య, మదూరి సత్యనారాయణ, దాసరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని సర్వే చేయించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నెల్లికుదురు



నైనాల గ్రామంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని సర్వే చేసి పేదలకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు బాణాల యాకన్న, పెరుమాండ్ల బాబుగౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్టు తెలిపారు. గురువారం నైనాల సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు బాణాల యాకన్న మాట్లాడుతూ 1998-1999 సంవత్సరంలో నైనాల గ్రామపంచాయితీ పరిధిలోని ఇంటి స్థలం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 610, 611లో గల 3 ఎకరాల 15 గుంటలు కొనుగోలు చేయడం జరిగింది. ఇట్టి స్థలాన్ని అప్పుడే ఇంటి స్థలం లేని వారికి పట్టాలిచ్చి పంచడం జరిగిందన్నారు. కాని గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ అవసరాల కోసం ఇళ్ల స్థలాలు, నర్సరీ, ప్రకృతి వనం, పల్లెద ఖానాలు కేటాయించగా మిగిలిన 35 గుంటల అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని తక్షణమే సర్వే చేయించి ఇంటి స్థలం లేని నిరుపేదలకు కేటాయించి ఇందిరమ్మ గృహ జ్యోతి ద్వారా గృహ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పెరుమాండ్ల బాబుగౌడ్ తోట నరసన్న, వెంకన్న రామరాజు, సమ్మయ్య, పెరుమాండ్ల పుల్లయ్య, ఎల్ఐసి వెంకన్న, తోట శ్రీను, దండంపల్లి, కొమురయ్య, చెడుపాక వెంకన్నలు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

ఈనెల 7న రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల బంద్

నవతెలంగాణ-బయ్యారం:

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 7 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో కార్మిక సంఘాలు టీయూసీఐ, సీఐటీయూ, ఎఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఎఐటీయూసీ మండల కన్వీనర్ సారిక శ్రీనులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు జీవనభృతి కింద రూ.15 వేలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే కాలంలో ఆటో జేఏసీ నాయకత్వంలో ఆటో కార్మికులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్కే. యాకూబ్, నిమ్మల వీరన్న, బాబు సింగ్, నల్లభూతు వెంకన్న, నాగేశ్వర్‌రావు, శ్రీను సాయి, సుబ్బు, చిన్నం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు ఏర్పాటు చేయాలి

పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ పోరిక బలరాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు గురువారం పార్లమెంటు సమావేశాల్లో విభజన హామీలను ప్రస్తావించారు. విభజన చట్టంలో భాగంగా తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు కొరకై గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పొందుపరచబడిందన్నారు. కాని గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హామీలను విస్మరించి విద్య రంగంలో తీరని అన్యాయం చేస్తుందన్నారు. విభజన చట్టంలో భాగంగా తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన ఐఐఎం ఏర్పాటు కొరకు కేంద్రం ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ఐఐఎం త్వరలో ఏర్పాటు కొరకు లోక్ సభలో సంబంధిత మంత్రిని ప్రశ్నించారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి..

గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. గురువారం ముఖ్యమంత్రి చాంపియన్‌షిప్, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు, 5కే రన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లా ఇన్‌ఛార్జ్ బండి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ హాజరై జెండా ఊపి ప్రారంభించి రన్ లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆరోగ్యంగా ఉండాలంటే అందరూ వ్యాయామం, వాకింగ్, రన్నింగ్, యోగ, చేయాలని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ క్రీడలకు, క్రీడాకారులకు సంస్కృతికి సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 పురస్కరించుకొని ముఖ్యమంత్రి చాంపియన్‌షిప్ క్రీడా కప్, రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బాగుండాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంత యువతీయువకులు ఉన్నత చదువులతోపాటు క్రీడలపై ఆసక్తి కనబర చాలన్నారు. ఈ5కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ప్రవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణం, రాయపర్తి, పెద్దవంగర, మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 54 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు రూ.17లక్షల2 వేల 500 విలువగల చెక్కులను లబ్ధిదారులకు గురువారం రాత్రి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే యశశ్వినీరెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా



నాయక్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్‌రెడ్డి, ముద్దసాని సురేష్, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-గూడూరు

నిరుపేదల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం గూడూరు మండల పరిషత్ కార్యాల యంలో జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గృహజ్యోతి, మహాలక్ష్మి, ఉచిత గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 మద్దతు ధర, ఒక్క సంవత్సర పాలనలోనే వేలాది ఉద్యోగాలు చ్చామని, 22 శాతం ఉన్న నిరుద్యోగాన్ని 18 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్‌ప్రభుత్వానిదేనన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..

మండలంలోని 24 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మురళీనాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, తహసీల్దార్ శ్వేత, జిల్లా సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

స్త్రీ సంక్షేమ శాఖలో అంగన్‌వాడీ సెంటర్లలో ప్రీ ప్రైమరీ స్కూల్‌లను మండలంలోని గోవిందాపురం, గూడూరు మండల కేంద్రాలలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పాఠశాలలను గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అంగన్‌వాడీ కేంద్రాలలోనే నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రీ ప్రైమరీ స్కూళ్లను ప్రారంభి ంచిందన్నారు. ఈకార్యక్రమంలో గూడూరు ఐసి డిఎస్ ప్రాజెక్టు అధికారి నీలోఫర్ అజ్మీ, తహసీల్దార్ శ్వేత, గూడూరు క్లస్టర్ సూపర్‌వైజర్ కళావతి, మట్టెవాడ క్లస్టర్ సూపర్‌వైజర్ శ్యామల, ఆయా అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు ఆయాలు, కాంగ్రెస్ జిల్లా నాయకులు రమేష్ చందర్‌రెడ్డి, వాంకుడోత్ కొమ్మాలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు చంటి స్వామి, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా.. ఫ్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

:కేసముద్రం మండలంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ అప్పాల పేతురు అధ్యక్షతన ఫ్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు సిలోయమ్ ప్రార్థన మందిరంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గిఫ్ట్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ దైవజనురాలు ప్రీతా జడ్సన్, మాహబుబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రీతా జడ్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఇజ్రాయిల్ దేశంలోని బెత్లహేమ్‌లో కన్య గర్భము ద్వారా ఈ లోకంలో పుట్టడమే ప్రపంచ మంతటా క్రిస్మస్ వేడుకగా జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు కృప వలన అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, మండల ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు కుల, మత బేధం లేకుండా అందరికీ అందేలా చూసుకుంటానన్నారు నన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, డాక్టర్ ప్రీతా జడ్సన్‌లు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ పిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు అందరికీ శాలువాతో సత్కరించారు. ఈవేడుకలో కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, కేసముద్రం ఎఎంసీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయూబ్, వసంతరావు, యాదగిరి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేం దర్‌రెడ్డి, బండారి



వెంకన్నలు పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేసముద్రం పాస్టర్స్ ఎలుక ప్రభు జీవన్, మునిగే జోసెఫ్ సురేష్, జల్లె ఇశ్రాయేలు, కాతా ఫిలిప్, కొండబోయిన రూబేన్ పాల్, వల్లాల కాశ్మీనాథ్, పిల్లి సారంగపాణి, కాలెపాక మహేందర్‌లు పాల్గొన్నారు.

50 వేల ఉద్యోగాలిచ్చాం.. నిరుద్యోగిత తగ్గించాం..

గ్యారెంటీల అమలు.. రుణమాఫీ చేసాం.. వరి పంటలకు బోనసిచ్చాం..

విజయోత్సవాలలో ఎమ్మెల్యే మురళీనాయక్..

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్యారంటీలను అమలు చేస్తూ వరి పంటలకు ఇచ్చిన మాట ప్రకారం బోనస్ ఇచ్చామని నిరుద్యోగులను కూడా ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని



మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను వివరించారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు నియంతగా పాలిస్తూ అప్పులపాలు చేసిన రాష్ట్రాన్ని గాడిన పడేస్తున్నామని చెప్పారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నెరవేర్చడానికి ఒకే సంవత్సరంలో 50వేల ఉద్యోగాలు కల్పించామన్నారు. 20 శాతంగా ఉన్న నిరుద్యోగం 18 శాతానికి తగ్గించామన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ కోడి చింతల రాజు, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో (ఎంపీఓ)బానోత్ పద్మ, ఏవో యాస్మిన్, డీఈ రాజశేఖర్, డైరెక్టర్ మల్లేశం, జీపీ కార్యదర్శి వేద రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌గౌడ్, సత్యపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలాజీ యాలాద్రి, రాజేష్, పూర్ణ, శ్రీశైలం, క్రాంతిరెడ్డి మౌనేందర్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సదరం స్లాట్‌ల కోసం మీ-సేవా సెంటర్‌లలో బుక్ చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

డిసెంబర్-2024 మాసంలో జరిగే సదరం క్యాంపుల గురించి నేడు(శుక్రవారం) మధ్యాహ్నం 12గంటలకు అన్ని మీ-సేవాసెంటర్లలో స్లాట్లు ప్రారంభం అవుతాయని సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని వారికి వచ్చిన తేదీన సదరం క్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్‌లో హాజరు కావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు

ప్రజా పాలన కాదు ప్రభుత్వం ఆచరణలో చూపాలి

బి.విజయ సారథి సీపీఐ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ - కురవి



ప్రజాపాలన ఏర్పడి సంవత్సరమైనా మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో ప్రజలకు చూపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. సీపీఐ మండల కార్యవర్గ సమావేశం గురువారం కురవి మండల కేంద్రంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి.విజయ సారథి మాట్లాడుతూ రాష్ట్రంలో నియంతృత్వ పాలన సమాధి చేసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సంవత్సరమైన సందర్భంగా సంబరాలకే పరిమితం కాకుండా నిజాయితీగా పాలన సమీక్ష చేసుకోవాలని హితవు పలికారు. మిత్రపక్షమైన సీపీఐ చేసే నిర్మాణాత్మకమైన సూచనలను పాటిస్తూ, సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య తురక రమేష్, బుడమ వెంకన్న, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డీఐఈఓ

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మహబూబాబాద్ జిల్లా డీఐఈఓ మదర్‌గౌడ్ ఆకస్మికంగా గురువారం తనిఖీ చేపట్టారు. కళాశాల ప్రాంగణానికి క్షుణ్ణంగా పరిశీలించి కళాశాల అకాడమీ, ఆఫీస్ రికార్డ్స్ తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు. రాబోయే మార్చి-2025లో జరుగు వార్షిక పరీక్షల కొరకు విద్యార్థులను సంసిద్ధం చేసి ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందే విధంగా కృషి చేయాలన్నారు. రాబోయే 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి విద్యార్థుల అధిక శాతం ఉత్తీర్ణత అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. లెక్చరర్లకు పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.పరశురాములు, లెక్చరర్లు పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా బానోతు రమేష్‌నాయక్

నవతెలంగాణ-గార్ల:



గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల నూతన అధ్యక్షులుగా పోచారం పంచాయతీ కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్ ను గురువారం జరిగిన కార్యదర్శుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా అజ్మీర కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ అభిలాష్, ఉపాధ్యక్షులుగా కబ్బాకుల రామకృష్ణ, జర్పుల సరస్వతి, మీడియా విభాగం వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా గంగావత్ లలిత, బాధావత్ సరిత, అజ్మీర కుమార్, గుగులోతు అనిల్, బి.కిషోర్ చక్రాధర్ నాయక్, భూక్య నరసింహారావు, భూక్య రాజేందర్, భూక్య సురేందర్, భూక్య క్రాంతి కుమార్, భూక్య మహేష్, అజ్మీర కిరణ్, బానోతు మంగిలాల్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులనుశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎన్నికైన కమిటీకి ఎంపిడివో మంగమ్మ అభినందనలు తెలిపారు.

నేల స్వభావాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదే

మండల వ్యవసాయాధికారి గుగులోతు స్వామి

నవతెలంగాణ-పెద్దవంగర:



నేల స్వభావాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదేనని మండల వ్యవసాయ అధికారి గుగులోతు స్వామి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మానవాళికి మృత్తికలకు ఉన్న సంబంధం గురించి, జీవన ఎరువుల యెక్క ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవోలు యశస్వినీ, రాజు, విశ్వశాంతి, రైతులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మహేందర్ గౌడ్ ఎన్నిక

నవతెలంగాణ కేసముద్రంరూరల్:



యువజన కాంగ్రెస్ ఎన్నికలను సెప్టెంబర్-2024లో నిర్వహించడం జరిగింది. ఆ ఎన్నికల ఫలితాలను బుధవారం సాయంత్రం ప్రకటించారు. ఈఫలితాలలో కేసముద్రం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి మహేందర్‌గౌడ్ మండల అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఈసందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పెద్దలు డీసీసీ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు కంకర అయ్యప్పరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబాటి మహేందర్ రెడ్డి, మండలంలో తనకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కొత్తగూడ



సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఈ నెల 6, 7న రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు కొత్తగూడ ఎంఈవో గుమ్మడి లక్ష్మి నారాయణకు ఉద్యోగులు దీక్షాపత్రం అందజేశారు. ఏళ్ల కాలంగా చాలి చాలనీ వేతనాలతో పని చేస్తున్నట్లు వాపోయారు. గతేడాది ముఖ్య మంత్రి సమగ్ర సర్వ శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చలని కోరారు. ఈ రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి అనుకూల స్పందన రాకుంటే ఈ నెల 9 నుంచి సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు ఎస్.భాస్కర్, సిఆర్‌పీ ఉపేందర్, గిరిబాబు, వెంకన్న, అశోక్, ఐఈఆర్‌పీ జమున, మెసేంజర్ రమేష్‌లు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా సాయి కుమార్ ఎన్నిక

నవతెలంగాణ-కొత్తగూడ



కొత్తగూడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన సిరబోయిన సాయి కుమార్ తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఫలితాల అధారంగా కొత్తగూడ మండల అధ్యక్షులుగా విజయం సాధించారు. ఈసందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ కార్యకర్త పడ్డ కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించిందని, నేటి నుంచి ఏదైతే బాధ్యత నా పైన ఉంటుందో సక్రమంగా పార్టీ విధేయుడుగా తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క అడుగుజాడలో నడుస్తూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటానన్నారు.

మంచినీటి బావుల్లో క్లోరినేషన్



నవతెలంగాణ-వెంకటాపురం

ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని 18పంచాయతీల్లోమంచినీటి పథకాలు, బావుల్లో క్లోరినేషన్ చేశారు.వాటర్ ట్యాంకులను శుభ్రపరిచారు. మంచినీటి పతకాలు చుట్టూ వున్న పిచ్చి మొక్కలను తీసివేశారు. మిషన్ భగీరథ నీటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ శ్రీనివాసరావు, పంచాయితీ సెక్రెటరీ ప్రవీణ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

రంగోత్సవ్‌లో పాల్గొన్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-ములుగు

రాంగోత్సవ్ ఉత్సవం ముంబాయి వారు నిర్వహించిన పోటీలో ములుగు మండలం ఆశ్రమ పాఠశాల రాయినిగూడం విద్యార్థులకు 8మందికి గోల్డ్ మెడల్, 5గురికి సిల్వర్, 5గురికి బ్రౌన్ మెడల్స్ సాధించారు. వారికి పాఠశాల హెడ్ మాస్టర్ బి. ఈరులాల్, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు ప్రశంసా పత్రాలను అందజేశారు. గోల్డ్ మెడల్స్ తీసుకున్న విద్యార్థులు మహేశ్, సంజయ్‌కుమార్, సన్నీ, అభినయ్, ఋతిక్, అభినంద్, యశ్వంత్, అఖిల్, సిల్వర్ మెడల్స్ రిసి, సాత్విక్, జశ్వంత్, సిద్ధు, ప్రణయ్, బ్రౌన్ మెడల్స్ సాధించిన విద్యార్థులు సిద్ధార్థ, చందు, వర్షిత్, రాజేష్, సైతేజ, వీరిని పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, శ్రవణ్‌కుమార్, డీటి రవీందర్, సాంబయ్య, గోపి సింగ్, రాందాస్, రాజు, పిడి నారాయణ, అల్లెం నారాయణ, కసన్ సింగ్,వెంకటేశ్వర్లు, పరంసింగ్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులకు మంత్రి సీతక్క సన్మానం

నవతెలంగాణ-ములుగు

ఇటీవల ఆన్‌లైన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన మహ్మద్ ఇస్సార్‌ఖాన్ ఎన్నికయ్యారు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ములుగు వెంకటాపూర్ మండలం రామాంజపురం గ్రామానికి చెందిన మారం సుమన్‌రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం ప్రజాభవన్‌లో ఇరువురిని మంత్రి సీతక్క ఘనంగా సత్కరించారు.

ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని యూత్ కాంగ్రెస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అన్నారు. బుధవారం వెలువడిన యూత్ కాం గ్రెస్ ఎన్నికల్లో బట్టు కరుణాకర్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ లో నూతన అధ్యక్షుడు బట్టు కరుణాకర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ... గత రెండు నెలల క్రితం జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి ఆరుగురు బరిలోనిలో నిలువగా, జిల్లాలోని యూత్ కాంగ్రెస్ నాయకులు 50 రోజులపాటు కష్టపడి తనను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. తన ఎన్నికకు సహకరించిన భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, రాజు, నాగరాజు, మహిళ నాయకులు మాలతి, తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శరత్ పటేల్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



యువజన కాంగ్రెస్ భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా భూపాలపల్లి మండలంలోని ఆజాంనగర్ గ్రామానికి చెందిన మొదలకరి శరత్ పటేల్ ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో భూపాలపల్లి మండలం నుంచి పోటీలో నిలిచిన ఆయన 3036 ఓట్లు సాధించారు. తన ప్రత్యర్థిపై 1776 ఓట్లు ఆధిక్యాన్ని సాధించాడు. 2012 నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి శరత్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ శ్రేణులలో కలిసి ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గడ్డం క్రాంతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడుగా మండలంలోని చిన్న తూండ్ల గ్రామానికి చెందిన గడ్డం క్రాంతి ఏకగ్రీవంగా నియామకమయ్యారు. గత నెలలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించారు. మండలం నుంచి నామినేషన్‌లు రాకపోవడంతో క్రాంతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం తనవంతుగా కృషి చేస్తానని క్రాంతి అన్నారు.

యువజన కాంగ్రెస్ కాటారం ఉపాధ్యక్షుడిగా ఓదెలయాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

గత నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడగా ఇందులో కాటారం మండల ఉపాధ్యక్షులుగా గంగారం గ్రామానికి చెందిన జిల్లెల్ల ఓదెలు యాదవ్ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీకి మంచి పేరు తీసుకొచ్చే విధంగా నడుచుకుంటానని తెలిపారు. గంగారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఓదేలు యాదవ్ ను అభినందించారు. రాబోయే రోజుల్లో పార్టీలో ఉన్నత స్థానాల్లో ఉండాలని మండలానికి పేరు ప్రతిష్ఠ తీసుకురావాలని కోరారు.

మహారాజ్ యూత్ సంఘం అధ్యక్షులుగా మనోహర్

నవతెలంగాణ- గణపురం

మండలంలోని చెల్పూర్ మహారాజ్ యూత్ సంఘం నూతన కమిటీనీ గురువారం ఎన్నుకున్నారు. మహారాజ్ యూత్ సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా పేరుక మనోహర్ గౌరవ అధ్యక్షులుగా పోనగంటి రత్నాకర్ ఉపాధ్యక్షులుగా అల్లూరి శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి గా పేరుక సునీల్. కోశాధికారులుగా బీరేళ్ళీ మహేందర్. రణప్రతాప్, కార్యదర్శులు బీరెళ్ళీ ప్రశాంత్, గౌరవ సలహా దారులు అల్లూరి సంపత్. బీరేళ్లీ సుమన్. ముఖ్యసలహా దారులు బీరెళ్లి నరేష్. అల్లూరి రాజు. ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా కన్వీనర్ గా అల్లూరి భాను కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

వరిధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని ఎస్‌హెచ్‌ఆర్సీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజేందర్,జిల్లా కార్యదర్శి వెన్నెపురెడ్డి కార్తీక్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, రైతులు ప్రభుత్వాన్నిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వా హకులను కోరారు. ఈ సందర్భంగా కొయ్యూర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో మాట్లాడారు ఒకవైపు మబ్బులు,మరోవైపు అకాల వర్షాలతో రైతులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో మాచర్ వచ్చిన వెంటనే తోకెన్ ఇస్తూ కాంటాలు పెట్టాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ పరదాలు, గొనె సంచులు రైతులకు అందించాలన్నారు.

వేర్వేరు ఘటనలో ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-తాడ్వాయి





వేర్వేరు ఘటనలో ఇద్దరు పులిమాదిరి క్రాంతి (25), పిల్లి కుమార్(35) మృతిచెందారు. ప్రేమ వ్యవహారం విఫలమై పులిమాదిరి క్రాంతి అనే యువకుడు ఉరి వేసుకుని తన ఇంట్లో ఆత్మహత్య చేసుకోగా, ఎదురు ఎదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని పిల్లి కుమార్ (35) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళితే....

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన పులిమాదరి సమ్మయ్య కుమారుడు పులిమాదిరి క్రాంతి గత ఆరు సంవత్సరాల నుండి పాల్వంచ పట్టణానికి చెందిన యువతితో ప్రేమ వ్యవహారం నడుస్తున్నట్లు తెలిసింది. గురువారం ఉదయం 10 గంటల సమయంలో ఆ అమ్మాయితో మాట్లాడినట్టు తెలిసింది. ఆమె ప్రేమ వ్యవహారం నిరాకరించినట్లుగా ఫోన్లో మాట్లాడినట్టు సుమారు 10.20నిమిషాలకు ఆయన సొంత ఇంట్లో ఉరేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. క్రాంతి మృత దేహాన్ని శవ పరీక్షలు నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని

కాల్వపల్లి గ్రామానికి చెందిన పిల్లి కుమార్ (35) కాల్వపల్లి నుండి భూపాల్ పల్లి వెళ్లే ఆర్టీసీ బస్సు వెళ్లిపోయింది. ఆ బస్సును ఎక్కియ్యడానికి ఒక మహిళను బైకుపై తీసుకుని వెళ్లాడు. సింగారం వద్దకు చేరుకొని బస్సు ఎక్కించి కాల్వపెల్లి గ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో స్తంభంపల్లి క్రాస్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొనడంతో పిల్లి కుమార్ తలకు బలమైన గాయాలతో అక్కడికక్కడే పడిపోయాడు. అతనిని 108 ద్వారా ములుగు తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే మృతి చెందాడు. కాగా పిల్లి కుమార్ ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు భార్య భాగ్య ఉన్నారు. కాగా కాల్వపెల్లి అల్లం ఎల్లయ్య (80) వృద్ధుడు మృతిచెందాడు. దీంతో మండలంలో మేడారం, కాల్వపల్లి గ్రామాల్లో శోకసముద్రంలో మునిగాయి.

మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్షలు

నవతెలంగాణ-ములుగు







తెలంగాణ గణిత ఫోరం(టీఎంఎఫ్) ములుగు మండలశాఖ అధ్యక్షులు సుతారి మురళీధర్ అధ్యక్షతన గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లో మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఇనుగాల సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ప్రాథమిక గణిత భావనలపై పట్టు సాధిస్తే భవిష్యత్తులో ఎలాంటి పోటీ పరీక్ష అయినా సులభంగా ఎదుర్కోవచ్చని అన్నారు. పిల్లల్లో గణిత సామర్థ్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్న గణిత ఫోరం కృషిని అభినందించారు. జిల్లాస్థాయి ప్రతిభ గణిత ప్రతిభా పరీక్షకు ఎంపికైన విజేతల వివరాలు వెల్లడించారు. తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర సలహాదారు డాక్టర్ కందాలరామయ్య, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాజేందర్, ములుగు మండల గణిత ఫోరం సభ్యులు పిట్టల మల్లయ్య, పల్లె వెంకట శ్రీనివాస్, అరుణ, భారతి, అమీర్, రవీందర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు (వెంకటాపూర్) :

టీఎంఎఫ్ వెంకటాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాధిక, తెలంగాణ గణిత ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లాస్థాయి ప్రతిభ గణిత ప్రతిభా పరీక్షకు ఎంపికైన విజేతల వివరాలు వెల్లడించారు. తెలంగాణ గణిత ఫోరం జిల్లా కార్యవర్గ సభ్యులు జనగాం బాబురావు, టీఎంఎఫ్ మండల బాధ్యులు శ్రీనివాస్, శారద, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, అంబేద్కర్, సిఆర్పి పాడియ కుమార్, ఎంఐఎస్ కరుణాకర్ పాల్గొన్నారు.

మంగపేట :

మండలంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో టీఎంఎఫ్ ఆధ్వర్యంలో గురువారం గణిత ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక హాజరై పరీక్ష పత్రాలను ఆవిష్కరించి గణిత పోటీ పరీక్షలను ప్రారంభించారు. పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కమలాపురం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు గడ్డి శ్రీనివాస్,టీఎంఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా భద్రయ్య, మండల కన్వీనర్ జె వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పావని, ప్రవీణ, తిరుమల, సంతోష్ పాల్గొన్నారు.

రైతులను నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్లు

తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండీ గఫూర్‌పాషా

నవతెలంగాణ-ములుగు



మండలంలోని అంకన్నగూడెం ఏజెన్సీ ప్రాంతాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తెలంగాణ రైతు సంఘం, సీపీఐ(ఎం), నాయకుల బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండీ గఫూర్‌పాషా మాట్లాడుతూ రైతులు పంట పొలాలు కోసి దాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకొచ్చి 20రోజులు గడుస్తున్నా కొన్ని కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు చేస్తున్న కేంద్రాల్లో క్వింటాల్ ధాన్యానికి 7కిలోల నుండి 10 కిలోల వరకు తరుగు పేరుతో మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అకాల వర్షాలతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మరోవైపు మిల్లర్లు తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న మిల్లర్ల యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ధాన్యం మీద కప్పుకోవడానికి పరదాలు రైతులకు ఇవ్వాలని ధాన్యం కాంట ఆయన వెంటనే రైతులకు రిసిప్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గుండెబోయిన రవి గౌడ్, దబ్బకట్ల శోభన్, బిక్కినేని కొండలరావు, రైతులు, అల్లం రామయ్య బాయికాడి, చింత నారాయణ, హల్లెం రఘు, అల్లం మంగయ్య, చుంచా లింగయ్య, చుంచ సాంబయ్య, ఇక సాయి, అల్లెం అనిరుత్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలు ప్రజలకు వివరించాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి

నవతెలంగాణ-చిట్యాల



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చి ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి అన్నారు. గురువారం మం డల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. తిరుపతి హాజరై మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో ఈనెల 8న విజయోత్సవ బహిరంగ సభ ని ర్వ హిస్తున్నట్టు చెప్పారు. జిల్లా మంత్రులు, ఎంపీలు, భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొంటారని అన్నారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య , కార్యదర్శి రాయకమురు సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ బీసీ సెల్ ఎస్టీ సెల్ నందరాజు బొట్ల రవి బుర్ర శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ , రైతు విభాగం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మెరుగు లక్ష్మి, చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, స్థానిక మాజీ ఎంపిటిసి అనిల్, పాల్గొన్నారు.

'పశువులను సంరక్షించుకోవాలి'

నవతెలంగాణ-టేకుమట్ల



పశువులను వ్యాధుల వ్యాధుల బారి నుండి కాపాడుకోవాలని వెంకట్రావుపల్లి ప్రాథమిక పశువైద్య కేంద్రం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వివేక్ అన్నారు. టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామంలోని పశు వైద్య శిబి రాన్ని జిల్లా పశుసంపద అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వివేక్ పాల్గొని మాట్లాడుతూ పశువులకు సకాలంలో నట్టల మందులు వేయాలన్నారు. గ్రామంలోని ఉన్న వివిధ రోగాల బారిన పడిన పశువులను గుర్తించి తగిన చికిత్స చేసి మందులు అందజేశారు. టేకుమట్ల మండల పశు ఆరోగ్య ఉపకేంద్రం పశు సంపద సహాయకులు దాసరి శంకర్ జిల్లా పశుసంపద అభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంగీ రవి, గోపాల మిత్రలు రాజేందర్, కుమార్ పశుమిత్ర అనిత, గ్రామ పెద్దలు సర్వోత్తమ్ రావు, సామిరావు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



రైతు వేదికలో మృత్తిక దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రపంచ మృతిక దినోత్సవం కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కే జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మట్టి పరీక్షలను నిర్వహించే విధానాన్ని వివరించారు. మట్టి పరీక్ష చేయించాలనుకున్న సమయంలో రైతులు సాగు చేస్తున్న పంటలకు రైతులు వ్యవసాయ భూమిలో ఏయే పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయి, తక్కువగా ఏ పోషకాలు, ఎక్కువగా ఏ పోషకాలు ఉన్నాయి, ఏ పోషకాల అవసరం ఆవశ్యకత ఎంత ఉన్నది అనేక విషయాలను పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా మట్టి పరీక్ష చేయించుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గోపాల్‌రెడ్డి, ఫియాజ్, దాదాసింగ్ పాల్గొన్నారు.

రైతులకు భూసారంపై అవగాహన

నవతెలంగాణ-తాడ్వాయి



ప్రపంచమృత్తిక దినోత్సవ సందర్భంగా గురువారం మండలంలోని తాడ్వాయి, నార్లాపూర్, నర్సాపూర్ (పిఏ) గ్రామాల్లోని మూడు రైతు వేదికలలో రైతులకు భూసారం విలువైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి నల్లెల శ్రీధర్ మాట్లా డుతూ.. రైతులు ప్రతి రెండు నుంచి మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పని సరిగా భూమి పరీక్ష చేయించుకోవాలన్నారు. రైతులందరూ వ్యవసాయ శాఖ అందిస్తున్న సలహాలు సూచనలు పాటించి తక్కువ పెట్టుబడుతూ ఎక్కువ దిగుబడును పొందాలని అన్నారు.ఈ మట్టి పరీక్షలను క్రమం తప్పకుండా రైతులు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓలు దుర్గాప్రసాద్, రాజ్‌కుమార్, జీవన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెపా ములుగు జిల్లా అధ్యక్షుడి'గా 'అచ్చునూరి'

నవతెలంగాణ-ములుగు



మెపా ములుగు జిల్లా అధ్యక్షుడి'గా అచ్చునూరి కిషన్ ముదిరాజ్ నియమితు లయ్యారు. మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర) కార్యాలయం హన్మకొండలో గురువారం రాష్ట్ర కార్యవర్గ సమా వేశం నిర్వహించారు. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముది రాజ్ హాజరై ములుగు జిల్లా మెపా అధ్యక్షులు'గా అచ్చునూరి కిషన్ ముదిరాజ్‌ను నియమించారు. అనంతరం రాష్ట్ర కమిటీ చేతుల మీదుగా కిషన్ ముదిరాజ్ కు నియామక పత్రం అందజేశారు. కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ ములుగు జిల్లా లో అన్ని మండల కమిటీలు ఏర్పాటు చేస్తానని, ముదిరాజ్‌ల అభివృద్ధి, ఐక్యత కోసం, రిజర్వేషన్ సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్, తాళ్ల రవీందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యాంముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-ములుగు

ఐటీడీఏలకు ప్రత్యేక నిధుల ద్వారా ఇళ్లు కేటాయించినందుకు ములుగు జిల్లా కేంద్రంలో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి సీతక్క చిత్రపటాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క కృషి వల్ల, సీఎం తీసుకున్న నిర్ణయంతో ములుగు జిల్లా ప్రజల్లో ఆనందాన్ని నింపిందన్నారు. కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో ప్రత్యేక అభిషేకాలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల ప్రకారం మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో ఉప ప్రధానార్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో గురువారం అర్చకులు, వేద పండితులు శ్రీ విజయ గణపతి స్వామికి, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

సేవారత్న అవార్డుకు నార బాలయ్య ఎంపిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వళ్లెంకుంట గ్రామానికి చెందిన నార బాలయ్య జాతీయ సాహిత్య సేవారత్న అవార్డుకు ఎంపికైనట్లుగా బీఎస్ఏ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ కె.శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు అవార్డ్ కమిటీ నేషనల్ కమిటీ అధ్యక్షులు నల్లా రాధాకష్ణ ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని జాతీయ సాహిత్య కార్యాలయంలో అందజేసినట్లుగా, ఈ నెల 15న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఆల్ ఇండియాలోని 27 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యిమంది డెలిగేట్స్ హాజరవుతున్నట్టు తెలిపారు.



అడవిలో అగ్ని ప్రమాదాలను నివారించాలి

ఎఫ్‌ఆర్‌ఓ కోట సత్తయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

అడవిలో అగ్ని ప్రమాదాల నివారించాలని అటవీశాఖ తాడ్వాయి రేంజ్ అధికారి కోట సత్తయ్య సూచించారు. గురువారం మండలంలోని తాడ్వాయి రేంజ్ పరిధిలోని గ్రామాల్లో పశువులకాపరులకు, గ్రామస్తులకు వారం రోజుల నుండి ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఆర్‌ఓ కోట సత్తయ్య మాట్లాడుతూ అటవీ రక్షణలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఫైర్‌లైన్లు చేస్తూ ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ బ్లోయర్లతో నిప్పు ఆర్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ నష్టం పెద్దగా జరుగు తుందని తెలిపారు. వన్యప్రాణుల ఆవాసం చెదిరి విలువైన వృక్ష సంపద కనుమరువవుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం వస్తే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. చిన్నచిన్న చెట్లను మేతకు నరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గీతా మందిర్‌లో శ్రీమద్ భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్ విభాగంలో 8,9 తరగతుల విద్యార్థులలో ప్రథమ బహుమతి నిమ్మల సాత్విక, ద్వితీయ బహుమతి గడ్డం అవంతిక, తృతీయ బహుమతి భూక్య వైష్ణవి గెలుపొందారు. జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి కోడూరు అక్షర, ద్వితీయ బహుమతి మద్దెల వైష్ణవి, తృతీయ బహుమతి శ్రీలేఖ గెలుపొందారు. సంపూర్ణ కంఠస్థీకరణలో గూడూరు నరేందర్‌రెడ్డి ప్రథమ బహుమతి గెలుపొందారు.

ప్రజాపాలన విజయోత్సవాలపై కళాయాత్ర

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి నవంబర్ 19 నుండి డిసెంబర్ 7వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం గురువారం ములుగు మండలం వెంకటేశ్వర్ల పల్లే, నౌశ్య తండా, మాన్‌సింగ్‌తండా గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు.ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగం పరుచుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ గురుకుల బాట

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలకు వెళ్లి విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకునేందుకు జనగామ జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ గదరాజు చందు, నాయకులు గురువారం సందర్శించి విద్యార్థుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మహిళా కోఆర్డినేటర్ ఉడుగుల భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మబ్బు కరుణాకర్, మండల యూత్ అధ్యక్షులు గట్టగళ్ల శ్రీహరి, జిల్లా నాయకులు నల్లా రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 68వర్ధంతిని విజయవతం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రాజ్యాంగ నిర్మాత 68వ వర్ధంతి ససదస్సును రాజకీయాలకతీతంగా విజయవంతం చేయాలని బహుజన ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలిచిన అంబేద్కర్‌ను అన్ని వర్గాల ప్రజలు స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కనపల్లి వెంకటేశ్వర్లు, కాకతీయ మహిళా మాక్స్ సొసైటి స్థాపకులు తాళ్ళపల్లి వెంకటస్వామి, జీడి రమేష్ కుమార్, చింత దేవదాసు, జన సేన నియోజక వర్గ ఇన్చార్జి గాదె ప థ్వి, చింత జాకబ్, చాడ వెంకటస్వామి, మారపాక నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాదిగ

నవతెలంగాణ-దామెర

మాదిగల ఏబిసిడి వర్గీకరణను తెలంగాణలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని దామెర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవిందు రవి కుమార్ మాదిగ అన్నారు. గురువారం దామెర మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఎన్నిక సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30ఏండ్లుగా పోరాడుతున్న మాదిగలకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేసి మాదిగ ఉపకులాలతో ఉన్న 59 కులాలకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం సింగరాజుపల్లి గ్రామంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడు వడ్డేపల్లి సురేష్, ఉపాధ్యక్షుడు బొచ్చు రాకేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి వడ్డేపల్లి రాకేష్, కన్వీనర్ మంద నవీన్, కోశాధికారి కన్నం సురేష్, గ్రామ ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడిగా వడ్డేపల్లి వివేక్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా వడ్డేపల్లి పవన్, కార్యదర్శిగా దేవరకొండ శ్రావణ్, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్ మాదిగ గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు 'రేవూరి' ఆశీర్వాదం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని తిరుమలగిరి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మిరియాల కుమార్ చెల్లి వివాహానికి గురువారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ చిదిరాల సుధాకర్‌రెడ్డి తల్లి బుధవారం మృతి చెందగా ఎమ్మెల్యే సుధాకర్‌రెడ్డిని పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట ఆత్మకూరు మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, సొసైటి మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, తిరుమలగిరి మాజీ సర్పంచ్ బూర రాజేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నగేష్,మాజీ సర్పంచ్ నాగేలి స్యామెల్ ,లక్కర్సు రాజు, టౌన్ పార్టీ కార్యదర్శి రవి ఉన్నారు.


ప్రథమ నవలా' పురస్కారాల పోటీ ఫలితాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రథమ నవలా పురస్కారాల పోటీల ఫలితాలను ట్రస్ట్ కార్యదర్శి డి.స్వప్న గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023లో అంపశయ్య నవీన్ అర్ధాంగి అనసూయ మరణించిన కారణంగా ఆ సంవత్సరం నవలా పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేయలేదని తెలిపారు. అందుకే గతేడాది ఈ నవలా పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేస్తున్నట్టు పేర్కొన్నారు. 2023సంవత్సరానికి 'త్రికాల' నవలకు మొదటి బహుమతి (రచయిత సంధ్యా విప్లవ్ , హైదరాబాద్) 'పిడికెడు మట్టి' నవలకు ద్వితీయ బహుమతి (రచయిత బండారు శంకర్, నల్గొండ), 2024 సంవత్సరానికి 'అనామకుడు' నవలకు మొదటి బహుమతి (రచయిత కటుకోజ్వల మనోహర చారి కోరుట్ల, జగిత్యాల జిల్లా), 'మేకలబండ' నవలకు ద్వితీయ బహుమతి (రచయిత ఆర్. సి. క ష?స్వామి రాజు, తిరుపతి) లకు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.ఈ పురస్కారాలను డిసెంబర్ 24 అంపశయ్య నవీన్ జన్మదినోత్సవం సందర్భంగా హన్మకొండలో ప్రదానం చేయనున్నట్లు ఆమె తెలియజేశారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు 5 కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సురేందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దసాని వరుణ్, కాలేరు శ్రవణ్ కుమార్, దస్తరి కిషోర్, ఎండి ఫరీద్, రేణ ప్రవీణ్, జంగిటి మహేష్, గూడ యాదగిరి, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా అబ్బాస్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడ్డిచెర్ల గ్రామానికి చెందిన యండి అబ్బాస్ మండల యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కేఆర్ దిలీప్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కేఆర్ దిలీప్‌కు గురువారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టెముక్కల రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కాజీపేట చౌరస్తాలో ఘన స్వాగతం పలికి బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కాజీపేట చౌరస్తాలో దిలీప్‌కు రమాకాంత్‌రెడ్డి పూలబోకే ఇచ్చి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. హైదారాబాద్ నుంచి వస్తున్న దిలీప్‌కు యూత్ కాంగ్రెస్ నాయకులు మడికొండ నుంచి బైక్ ర్యాలీ నిర్వ హించారు. కాజీపేట చౌరస్తా సుబేదారి హనుమకొండలో అంబే ద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వరంగల్ ఎంజీ ఎం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంజీఎం వద్ద రాహుల్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్‌రెడ్డి, జనార్ధన్, కట్కూరి రేవంత్ , బస్కె శ్రీలేఖ, కృష్ణ, బి. ప్రణయ్, అరుణ్, రాజేష్ పాల్గొన్నారు.

నయీంనగర్ : వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్‌రాజ్ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ సుబేదారి క్యాంప్ కార్యాలయంలో గురువారం దిలీప్‌రాజ్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు దిలీప్‌రాజ్‌కి శాలువా కప్పి కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని వనపర్తి గ్రామానికి చెందిన కూరపాటి యాదలక్ష్మి భర్త శ్రీనివాస్‌కి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించారు. గురువారం ఆ చెక్కును వారి దంపతులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు నరసింహులు(శివకుమార్) అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-దామెర




రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో దామెర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ నేపథ్యంలో దామెర నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన నల్ల సుధాకర్, ఉపాధ్యక్షుడు జల్ల ప్రవీణ్, జంగిలి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి గడల నరేష్ కార్యదర్శి రతన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షు డు మన్నెం ప్రకాశ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని యంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి అన్నారు. ఎంసీపిఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపులో ఆర్ట్స్ కాలేజీ నుండి కలెక్టర్ వరకు ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీతో గద్దెనెక్కి గత బీఆర్ఎస్ ప్రభుత్వ వలే ప్రజావ్యతిరేక విదానాలను అవలంభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున నీల రవీందర్ మాస్ సావిత్రి, కర్ర రాజిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఒక్కల కిషన్, దామర కొండ రమేష్, చీపురు ఓదయ్య, మంద భద్రయ్య, మొగిలి శ్రీనివాసరావు, పార్టీ సభ్యులు కూనూరు వెంకటేశ్వర్లు, జూలూరు ఇందు, అనిత, గోపాల్, సాయిదీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సామాగ్రిని ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-వెలేరు

మండలంలోని షోడశపల్లి గ్రామంలో వ్యవసాయ బావి దగ్గర విద్యుత్ సామాగ్రిని ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వేలేరు ఎస్సై ఏ సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. షోడశపల్లి గ్రామా నికి చెందిన కనుకటి వీరస్వామికి చెందిన వ్యవసాయ భూమి వద్ద ఉన్న బావి మోటారుపై ఉన్న పైపులను, స్టాట ర్ను, వైర్‌ను ఇటీవల తన సోదరుడు కనుకటి అయ్యాలు ధ్వంసం చేసినట్టు వీరస్వామి ఫిర్యాదు మేరకు అయ్యాలుపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇద్దరు అన్న దమ్ములకు వ్యవసాయభూమి పంపకాలలో వివాదం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మండలంలోని పీచర గ్రామంలో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఏ సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోలీస్ కానిస్టేబుల్ జి అనిల్ కుమార్ పీచర గ్రామంలో గురువారం ఉదయం 10 గంటలకు గస్తీ నిర్వహిస్తుండగా గ్రామపంచాయతీ సమీపంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్టు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పీచర గ్రామానికి చెందిన గొల్లెన స్వామిపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

గుట్కా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

మండలంలోని వేలేరు, గుండ్లసాగర్ గ్రామాల్లో నిషేధిత గుట్కా విక్రయిస్తుండ డంతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వివరాలు వెల్లడిస్తూ తన ఆదేశం మేరకు హెడ్ కానిస్టేబుల్ జి వెంకటయ్య, జె సంపత్‌లు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండలంలోని వేలేరు గ్రామానికి చెందిన కిరాణా షాపు యజమాని దొడ్డ ముక్తేశ్వర్, పోలపల్లి రాజయ్య నిషేధిత గుట్కా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అఖిలభారత యాదవ మహాసభ యూత్ మండల అధ్యక్షుడిగా లింగయ్య యాదవ్

నవతెలంగాణ-పాలకుర్తి

అఖిల భారత యాదవ మహాసభ పాలకుర్తి మండల యూత్ అధ్యక్షుడిగా మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన శీల లింగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గూడూరు గ్రామానికి చెందిన బెల్లి సతీష్ యాదవ్ లను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బనుక సిద్ధిరాజ్ యాదవ్ గురువారం తెలిపారు, అఖిల భారత యాదవ మహాసభ మండల ఉపాధ్యక్షులుగా బైకాని శ్రీనివాస్ యాదవ్ (తీగారం) బెల్లి వెంకటేష్ యాదవ్ (గూ డూరు) లను నియమించినట్లు ఆయన తెలి పారు. నూతనంగా ఎన్నికైన యూత్ అధ్య క్షుడు శీల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో యాదవ హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

వరంగల్

దివ్యాంగ విద్యార్థులు క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట



దివ్యాంగ విద్యార్థులు క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సెక్టోరియల్ అధికారి కుడికాల సుభాష్ అన్నారు. గురువారం. మండలం లోని ఎంఆర్‌సీ కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవ వేడుకలను మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సెక్టోరియల్ అధికారి కుడికాల సుభాష్, ఎంపీడీవో నల్లా శ్రీవాణిలు ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారి సుభాష్ మాట్లాడుతూ విద్యాశాఖ తరుపున అందిస్తున్న కృత్రిమ పరికరాలు, ఫిజియోథెరపి, స్పీచ్ థెరపీ, దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న ఆలవెన్స్ లు గురించి వివరిస్తూ దివ్యాంగ విద్యార్థుల క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎం.రాజేష్, ఐఈ. ఆర్‌పీ రాము, ఎంఆర్‌సీ సిబ్బంది అశోక్, స్వప్న, యాదగిరి సీఆర్‌పీలు సంపత్, బాలు, శిల్ప, స్వామి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దిలీప్ రాజు ఎన్నికపై హర్షం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దిలీప్ రాజు, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పత్రి భాను ప్రసాద్‌లు అధిక మెజార్టీతో గెలుపొందడంతో వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్ష వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణా సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు

నవతెలంగాణ-కాశిబుగ్గ



యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ పరిధిలోని స్తంభంపల్లిలో జరుగుతున్న ఓరుగల్లు వారియర్స్ యూత్ సభ్యుల క్రికెట్ టోర్నమెంట్ ను కార్పొరేటర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బాబు మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ సంబంధాలు ఏర్పడతాయన్నారు. శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తరగల ప్రసాద్, స్థానిక నాయకులు లకిడే రామారావు, బొమ్మగాని శ్రీనివాస్, బెంబిరి సందీప్, గారె వెంకటేష్, వల్లపు నాగరాజు, పోలేపల్లి పరశురాం, మేకల శివ,గారె శ్రీకాంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరం

పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్

నవతెలంగాణ-పర్వతగిరి



భారత రాజ్యాంగంపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ అన్నారు. పర్వతగిరి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో గురువారం మండలంలోని ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో "భారత రాజ్యాంగం దాని విశిష్టత, దేశ పరిరక్షణలో రాజ్యాంగం యొక్క పాత్ర అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి సుమారు 100కు పైగా విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించబోవు మీటింగ్ లో నగదు బహుమతితో పాటు మెమంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భిక్షపతి, పర్వతగిరి పాఠశాల ఉపాధ్యాయులు మడత భాస్కర్, అంబేద్కర్ సంఘం నాయకులు జిల్లా ధర్మయ్య, బొట్ల భాస్కర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ప్రోత్సాహకాలను సద్వినియోగ పరచుకోవాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను తల్లిదండ్రులు సద్వినియోగపరుచుకోవాలని, సంక్షేమ పథకాలతో పాటు వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీధర్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట భవిత సెంటర్ లో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలతో పాటు చదువు పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో పలు రంగాల్లో ముందుంటారని వారిని పట్ల అందరు స్నేహపూర్వకంగా మేదలాలన్నారు ఈ కార్యక్రమంలో ఐఈఆర్ పిలు రేణుకారాణి, వాణి, భాస్కర్, సిఆర్‌పీ రమాదేవి, ఉపాధ్యాయులు ప్రసూన, సంధ్యారాణి వెన్నెల జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

సామాజిక సేవ ధృక్పథాన్ని అలవర్చుకోవాలి

ఆత్మబంధు ఫౌండేషన్ చైర్మన్ గాజర్ల అశోక్



నవతెలంగాణ-వరంగల్

సామాజిక సేవ ధృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆత్మబంధు ఫౌండేషన్ చైర్మన్ గాజర్ల అశోక్ అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి 23 వ డివిజన్ కొత్తవాడ లోని లూయిస్ బ్రెయిలీ ఆదర్శ అంధుల పాఠశాలలో గురువారం అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం పురస్కరించుకొని ఆత్మబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ గాజర్ల అశోక్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా గాజర్ల అశోక్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సామాజిక సేవ ధృక్పథాన్ని అలవర్చుకోవాలని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బాలగోని రమేష్, మంతెన సమ్మయ్య, వెలగందుల రవీందర్, బొల్లెపల్లి విశ్వనాథ్, మండల విజేందర్, గాజర్ల ప్రవీణ్ , గాజర్ల నవీన్, జ్ఞానేశ్వరి, చిట్ల చందర్, గిర్నాల శ్రీనివాస్, ఎల్‌వీ శ్రీకాంత్, జిల్లా కో-ఆర్డినేటర్ గోవిందు, వినయ్ కుమార్, వాలంటీర్లు పద్మ, రజని కుమార్, రాకేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించాలి

నవతెలంగాణ - పర్వతగిరి



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమాన్ని డిసెంబర్ 6న శుక్రవారం గ్రామ గ్రామాన, మండల కేంద్రాలలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించాలని ఆర్ఎస్‌పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని ప్రీ స్కూల్ విద్యార్థులకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ తెలిపారు. గురువారం ఐసీడీఎస్, ఎసీ డీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ మల్లేశ్వరి, నాగమణిలతో కలిసి అంగన్‌వాడీ సెంటర్‌ల పిల్లలకు బట్టల పంపిణీ నిర్వహించి అనంతరం ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందించాలని, పిల్లలను రోజువారిగా వారికి సంబంధించిన చెకప్‌లు నిర్వహించాలని, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు నాయకులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల సొంత భవనానికి కృషి

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ కళాశాలకు సొంత భూమి అభివృద్ధి భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన బీటెక్ 2024-2025 మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలేరు జేఎన్టీయూ కళాశాలకు ఏవిధంగానైతే నిధులను సమకూర్చారో అదే విధంగా మహబూబాబాద్ జేఎన్టీయూ కళాశాలకి నిధులను, భూమిని మౌళిక సదుపా యాల కల్పనకు కృషి చేస్తానన్నారు. జేఎన్‌టీయూహెచ్ నోడల్ ఆఫీసర్ అండ్ యూనివర్సిటీ డీఈ ప్రొఫెసర్ ఎ.అరుణకుమారి మాట్లాడుతూ ఉన్నత విద్యా అవకాశాల గురించి ఉన్నత శిఖరాలని విద్యార్థులు అధిరోహించడానికి వారి యొక్క ప్రణాళికని రచించుకొని దానికి తగ్గట్టుగా శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బలరాం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రమించి బాగా చదువుకొని తమ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమానికి బీటెక్ రెండవ, మొదటి సంవత్సరం విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాల టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం ఉద్యమించాలి..

21న హైదరాబాదులో ధర్మ యుద్ధ మహాసభ

ఎంఎస్‌పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ

నవతెలంగాణ -మరిపెడ



ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కోసం ఉద్యమించాలని, ఈనెల 21న హైదరాబాద్‌లో జరిగే ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఓ పాఠశాలలో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ ఆగస్టు ఒకటోతేదీన సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిజర్వేషన్ ప్రక్రియకు కృషి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని తెలిపారు. భారతదేశంలో ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో రిజర్వేషన్ అమలుకు అసెంబ్లీ అమోదం కోసం ప్రణాళికలు తయారు చేయగా, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడంపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. 30 ఏళ్ల మందకష్ణ మాదిగ పోరాట ఫలితంగా మాదిగులకు రిజర్వేషన్ సౌకర్యం పొందే అవకాశం వచ్చిందని ఆయన వెల్లడించారు. జనాభా ప్రాతిపదికన మూడు శాతం ఉన్న మాలలకు ఎక్కువ శాతం ఉద్యోగాలు పోతుండగా ఇరవై ఏడు శాతం ఉన్న మాదిగలకు ఉద్యోగ అవకాశాలు లేక నష్టపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఆయా రాష్ట్రాలు ఖచ్చితంగా అమలు చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈనెల 21న హైదరాబాద్ నగరంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తున్నామని ఈ మహాసభకు మరిపెడ మండలం నుండి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పీ జాతీయ నాయకులు వెలుపుల సూరన్న, దూర భిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుంపేల్లి అనిల్‌కుమార్, జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ, నాయకులు దూడపాక వెంకన్న, పట్ల మల్లయ్య మాదిగ, మంద వెంకన్న మాదిగ, ఎడెల్లి పరుశురాములు మాదిగ, గోల్కొండ వెంకన్న మాదిగ, వంగూరి వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి మరిపెడ మండలం నూతన కమిటీని గురువారం జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ అధ్యక్షతన, జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరిపెడ మండల అధ్యక్షులుగా ఐనాల వెంకన్న మాదిగ, ఉపాధ్యక్షులుగా తప్పెట్ల సురేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా మాతంగి వినయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రాంపంగు యశ్వంత్ మాదిగ, సహాయ కార్యదర్శిగా దాసరి యాకన్నా మాదిగ, కార్యదర్శులుగా దాట్ల వీరన్న మాదిగ, మట్టే మురళి మాదిగ, జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులుగా చింత వెంకన్న తదితరులను ఎన్నుకున్నారు.

రద్దీ రూట్లలోబస్సుల సంఖ్య పెంచాలి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ప్రయాణికుల రద్దీ రూట్ల లో ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తోరూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ తొర్రూరు డిపోకు ఇంకా 25 బస్సులు అదనంగా వెంటనే తెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ ధర్నా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 9న బస్సు భవన్ ముందు ధర్నా పెద్ద ఎత్తున చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, జక్కుల యాకయ్య, చింతా నవీన్, టీయూసీఐ నాయకులు మురళి, మల్లేశం, ప్రయాణికులు వీరేష్, రాము, రవీందర్, లక్ష్మి, వీరమ్మ, యాదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ తన తండ్రి ప్రధానోపాధ్యాఉలు గుగులోతు హతీరామ్ పదవ వర్ధంతి సందర్భంగా గురువారం మహబూబాబాద్ లోని ప్రభుత్వ బాలుర సదనంలో అనాధ పిల్లలకు, బాల కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలల సదనం సూపరింటెండెంట్ కృష్ణవేణి నాయకులు బాదావత్ మోహన్, సునీల్, బాబు, శ్రీకాంత్, దిలీప్, ప్రదీప్‌లుపాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-గార్ల:



ప్రభుత్వ పాఠశాలల్లోనివిద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాశాఖ అధికారి మంకిడి వీరభద్రరావు సూచించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలలో వంటలు చేసే సమయంలో నిబంధనలు పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కూరగాయలను శుభ్రంగా కడిగి వంట చేయాలని సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని శేరిపురం పంచాయతీ మర్రిగూడెంకు చెందిన దారావత్ మత్తి ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పటల్ లో చికిత్స పొందగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా మంజూరైన రూ.45 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతిల చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా సీఐటీయూనాయకులు చింత కొండల్ రావు, భూక్య పూల్ సింగ్, బొడియ, శ్రీను, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు ఐక్యంగా కృషి చేయాలి

నవతెలంగాణ-తొర్రూరు



కుష్టు వ్యాధి నిర్మూలనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ చెప్యాల వనాకర్ రెడ్డి తెలిపారు. కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమంలో భాగంగా గురువారం డివిజన్ పరిధిలోని తొర్రూరు పట్టణం సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్యులు శారద, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ మృత్తిక దినోత్సవం

నవతెలంగాణ-గూడూరు

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మత్తిక (నేల)దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పొనుగోడు, గుండెంగ, భూపతిపేట, గూడూరు, బొద్దుగొండ గ్రామాలలో మృత్తిక దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ నీటి వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు

హమాలీ కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రానికి చెందిన మహావీర్ మిల్లులో హమాలీ కార్మికుడుగా పని చేస్తున్న దొండ నంద మృతి చెందగా గురువారం మృతుడి కుటుంబానికి నాలుగు శాఖల హమాలీ కార్మికుల సహకారం రూ.14 వేలు,50 కేజీల బియ్యాన్ని గురువారం ఆర్థిక సహాయం గా అందించారు. ఈకార్యక్రమంలో మేస్త్రీలు ఉప్పరి మల్లయ్య, ఎ.వీరస్వామి, ప్రవీణ్ కుమార్, ఎస్‌కె సర్వర్, ఇస్తారి, కోటయ్య, నాగరాజు, వీరన్న సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతి, హమాలీ కార్మికులు, తదితరులు ఉన్నారు.

ప్రపంచ మృత్తిక దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం:

మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని బయ్యారం రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రాంజీ నాయక్ మాట్లాడుతూ భూమి సంరక్షణ భవిష్యత్తు తరాల భద్రత పై అవగాహన పరచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రచన, రైతులు హరినాథ్‌బాబు, పుట్టగంటి సత్యనారాయణ, నిర్మలారెడ్డి, వెంకటనారాయణ, మందల కళింగ రెడ్డి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోతున్న రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



.. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఎఐపీకేఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. గురువారం మహబూబాబాద్‌లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ జిల్లా వ్యాప్తంగా అనేక మండలాలలో కురుస్తున్న అకాల వర్షాల వల్ల రైతాంగానికి అపార నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు, తూకాలు, రవాణా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైండ్ల యాకయ్య, పాపారావు ఊడుగుల రాములు, వెంకటయ్యలు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

నవతెలంగాణ-గూడూరు



విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని డీఎంహెచ్‌వో మురళీధర్ రావు అన్నారు. గురువారం మండలంలోని దామరవంచ గ్రామంలో ఉన్న టీజేటీ డబ్ల్యూ ఆర్‌జెసి బాలుర గురుకులాన్ని సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలోని పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసం దర్భంగా గురుకుల సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమునా, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ సీసీ రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర:



సామాన్యులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై సమాజంలో జరుగుతున్న దాడులను అరికట్టాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య అన్నారు. గురువారం మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ ఆధ్వర్యంలో చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య, సతీష్‌లు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా బాదేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని మందలించాడనే నెపంతో వ్యాయామ ఉపాధ్యాయుడు వడన్నపై సదరు విద్యార్థి తండ్రి దాడి చేయడాన్ని ఉపాధ్యాయ లోకం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వాలు స్పందించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకయ్య, యుగేందర్, నరేష్, మల్లేశం, కోటేశ్వర్, హరిసింగ్, విజయలలిత, రమేష్, ప్రభాకర్, రాజేందర్, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యువతీయువకులు క్రీడల్లో పాల్గొనాలి

ఎస్సై గండ్రాతి సతీష్ కుమార్

నవతెలంగాణ-కురవి



డీసెంబర్ 7, 8, 9 తేదీలలో హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరుగు సీనియర్ మహిళ కబడ్డీ పోటీలకు మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ టీం కోచింగ్ క్యాంపును గురువారం నిర్వహించారు. ఈక్యాంపుకు ఎస్సై గండ్రాతి సతీష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనే యువతీ, యువకులు ధైర్య సాహసాలతో ముందుకు వెళ్తారని.. ఓటమి గెలుపులు జీవితంలో సహజమేనని భావిస్తారని, జీవితంలో కూడా ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉంటారన్నారు. యువతీ యువకులు క్రీడలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూ(ఐజేయూ)జిల్లా అధ్యక్షులు, సీహెచ్.శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు సంగెం భరత్, దుడ్డెల వినోద్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గంధసిరి జ్యోతిబసు, వీరేందర్, తులస్య తండా మాజీ సర్పంచ్ కురవి గ్రామం యువతీయువకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మద్ది వెంకరెడ్డి, చంద వీరన్న, అసోసియేషన్ బాధ్యులు గంధసిరి శ్రీనివాస్, చాంప్ల నాయక్, అవినాష్, అఖిల్, రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తొర్రూర్ లయన్స్ క్లబ్ టీచర్స్ ఆధ్వర్యంలో మండలంలోని అమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, ఎగ్జామ్ మెటీరియల్స్, స్వీట్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా చింతల సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ వేలూరి శారద జన్మదినాన్ని పురస్కరించుకొని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మాజీ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ అవసరార్థులకు, అన్నార్తులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్‌ల ముఖ్య ఉద్దేశమని దానిలో భాగంగా అమ్మాపురం పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, జోన్ చైర్‌పర్సన్ రేగురి శ్రీదేవి, జిల్లా లయన్ లీడర్ తమ్మెర వీరభద్రరావు, క్లబ్ కార్యదర్శి వెళిదే సురేష్ కుమార్, క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ పోరెడ్డి వినోద్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.యాకూబ్‌రెడ్డి , టీచర్స్ క్లబ్ ప్రతినిధులు తోట రమేష్, కొత్తగట్టు కృష్ణలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై భౌతిక దాడులను ఖండిస్తున్నాం

ఉపాధ్యాయ సంఘాల ఖండన

నవతెలంగాణ-గూడూరు

ఉపాధ్యాయులపై భౌతిక దాడులు ఖండిస్తున్నామని టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్ గూడూరు మండల శాఖలు ఖండించాయి. ఉపాధ్యాయులు తమ సొంత పిల్లల కంటే ఎక్కువగా శ్రద్ధ తీసుకొని తమ విద్యార్థులకు క్రమశిక్షణను అలవర్చాలని ప్రయత్నిస్తుంటే దాన్ని నెపంగా తీసుకొని ఉపాధ్యాయులపై విద్యార్థుల తల్లిదండ్రులు, వారి సంబంధీకులు ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని భౌతిక దాడులకు దిగడం సర్వసాధారణమైపోయిందని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని, విద్యార్థుల విపరీత ప్రవర్తనకు కారణాలను అన్వేషించి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా బాదేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని మందలించాడనే నేపంతో వ్యాయామ ఉపాధ్యాయుడు వడన్నపై సదరు విద్యార్థి తండ్రి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్ గూడూరు మండల శాఖల అధ్యక్షులు, ఈక ఆదినారాయణ, దబకట్ల రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు కోటి, వెంకన్నలు పాల్గొన్నారు.

గురుకులంలో వైద్య శిబిరం.. మందులు పంపిణీ..

నవతెలంగాణ-గూడూరు

దామరవంచ బాలుర గురుకులంలో విద్యార్థులకు వైద్య శిబిరం అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ బి.యమున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో 430 మంది విద్యార్థులకు గాను 74 విద్యార్థులకు వాతావరణ మార్పుల వల్ల వచ్చే జబ్బులు దగ్గు, జలుబు, దురదలు వంటి చిన్న చిన్న జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈవైద్య శిబిరంలో వైద్యులు శ్రీమన్నారాయణ, హెచ్‌ఈఓ లోక్యా నాయక్, హెచ్‌ఈ గణేష్, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, వైద్య సిబ్బంది హిమాకర్, సరోజన, భవాని, ఆశాలు పాల్గొన్నారు

యువత ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికవృద్ధి సాధించాలి

నవతెలంగాణ-గార్ల:

యువత ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికవృద్ధిని సాధించాలని కాంగ్రెస్ మండల నాయకులు గంగావత్ రాంసింగ్ నాయక్ అన్నారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో కొమర్రాజు వేణుకు చెందిన మానసశ్రీ బిర్యానీ హబ్‌ను గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్, వివిధ పార్టీ ల నాయకులు కందునూరి శ్రీనివాస్, కె.శ్రీనివాస్, బి.నాగేశ్వరరావు, జి.సక్రు, ఎ.వెంకన్న, బి.హతీరాం, జగదీష్, శ్రీనివాస్, అశోక్ తదితరులు ఉన్నారు.

ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించాలి

నవతెలంగాణ-గార్ల/డోర్నకల్:

నియోజక వర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రభుత్వం నూతనంగా నిర్మించాలని సీపీఐ(ఎం) డోర్నకల్ మండల కార్యదర్శి ఉప్పెన పెల్లి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ స్థలాన్ని విద్యాశాఖకు కేటాయించి విద్యార్థులకు సౌకర్యంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించాలని దీనిపై ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్ దృష్టి సారించాలని, స్థలం లేదనే సాకుతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కేటాయింపు ఇతర ప్రాంతాలకు తరలించ వద్దని విజ్ఞప్తి చేశారు.

9

నవతెలంగాణ

జయశంకర్

భూపాలపల్లి-ములుగు

బుధవారం డిసెంబర్ 04, 2024

కోతుల నివారణకు చర్యలు తీసుకోండి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ కోరారు. గురువారం మహదేవపూర్ రేంజ్ ఆఫీసర్ రవికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కోతుల వల్ల గ్రామాల్లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ధర్మయ్య లింగాల సమ్మయ్య నల్ల బుగ సమ్మయ్య మండల మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ మండల ప్రధాన కార్యదర్శి లింగాల నిఖిల్ మరియు చింతకుంట్ల సదానందం లింగాల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించుకొని తీరుతాం : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మల్హర్ రావు

ఎస్సి వర్గీకరణ ఆపే దమ్ము ఎవరికి లేదని,ఎస్సి వర్గీకరణ సాధించుకొని తీరుతామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం ఎస్సీ వర్గీకరణ జరుగుతేనే ఎస్సీలలో ఉన్న అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని, కానీ, కొన్ని వ్యతిరేక వర్గీకరణ ను అడ్డుకుంటున్నాయని అన్నారు. మందకృష్ణను విమర్శిస్తే ఊరుకోబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర మల్లేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ నాయకులు కేసారపు చంద్రయ్య మాదిగ పులిగంటి నర్సయ్య మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ, యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఇందారపు అరుణ్ మాదిగ,ఇందారపు కుమార్ మాదిగ, తుంగపల్లి సాత్విక్ మాదిగ, ఇందాక శ్రీను మాదిగ,ఇందారపు రఘువరన్ మాదిగ, కొలుగూరి సందీప్ మాదిగ, కేసారపు అరుణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనకు వ్యతిరేకంగా బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నీషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నాయకులు వెన్నంపల్లి పాపన్న రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్ జన్నే మొగిలి, కన్నం యుగంధర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే.. ప్రజాధనంతో ప్రభుత్వ సంబురాలు చేసుకుంటోందన్నారు. వంద రోజుల్లో గ్యారంటీలు పూర్తిచేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని చెప్పిం నిలబెట్టుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ సామల మధుసూదన్ రెడ్డి బట్టు రవి మంద మహేష్ మాదాసు మొగిలి ఊర నవీన్ రావ్. ఎర్రబెల్లి భాస్కరరావు. వడ్డే రాజశేఖర్. డాకూర్ కష్టారెడ్డి .తుమ్మల నరేష్. తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రచారం

. నవతెలంగాణ-మహదేవపూర్

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రజా కళాయాత్ర తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఓనపాకల కుమార్ నేతృత్వంలో గురువారం ప్రభుత్వ పథకాలపై ప్రచారాన్ని చేశారు. మహాదేవపూర్ మండలంలో ని చంద్రుపల్లి అన్నారం గ్రామాలలో ఆరు గ్యారెంటీల పై ప్రజలకు అర్థమయ్యేలా ఆటపాట మాటల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డి.ఎస్.బి సాంస్కృతిక విభాగం మంథని డివిజన్ అధ్యక్షులు రాజ్ సడవల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూపాలపల్లి జిల్లా టీం లీడర్ ఓనణపాకల కుమార్, సొదారి సురేందర్, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, చీకట్ల శంకర్, చిలుముల మధుబాబు, జాడి సుమలత, కాస స్వాతి, పులి రాధిక, సెగ్గం శిరీష, గడ్డం నాగమణి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం కషి చేయాలి

ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు గౌరవప్రదమైన జీవనం గడపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం ధర్మ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి.ఎస్.పి అధినాయకులు విశారదన్ మహారాజ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో పేద,మధ్య తరగతి వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ ఈ బీసీ ప్రజలకు విద్య,వైద్యం, ఉపాధి,భూమి,ఇల్లు సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ లకు, మండల కేంద్రాల్లోని ఎంఆర్ఓలకు వినతిపత్రాలు అందించామని అన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి దీక్షను నాధుని సత్యనారాయణ చంద్రగిరి శంకర్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆధునిక హాస్పిటల్ ని నిర్మించి ప్రజలకు వైద్యం అందించాలని కోరారు. అర్హులైన నిరుపేదలకు ఎకరం వ్యవసాయ సాగు భూమి కేటాయించి 200 గజాల ఇంటి స్థలాన్ని సమకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్, జిల్లా నాయకులు పుల్ల అశోక్, దూడపాక రాజు, పంగ మహేష్, దూడపాక శ్రీకష్ణ, పుల్ల తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని నిరసన

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ములుగు ప్రభుత్వ హాస్పటల్ నుండి కాలేజీ మీదుగా గాంధీ పార్కు మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి సక్రమంగా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు మధ్య ఎలాంటి తేడా లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాస రాజన్న సంగని రాజన్న, జంగిలి సుధాకర్, కామ రవి, మద్దిలేని కోరన్న, ముక్కాల మల్లయ్య, వేముల శ్రీనాథ్, ఇమ్మడి ప్రవీణ్ ,మాతంగి కుమార్ స్వామి, చెవుల సమ్మయ్య, కామరాయమల్లు, సారా సాంబయ్య పాల్గొన్నారు.

ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమే.. ప్రజా పాలనా ?

కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్‌రెడ్డి

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డినీ అక్రమ అరెస్టుకు నిరసనగా వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని,అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు.ఉద్యమకారులకు కేసుల కొత్తకాదని కాంగ్రెస నాయాకులనుహెచ్చరిచారు. బేషరుతుగా హరీష్ రావు కౌశిక్ రెడ్డి ని విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు లేని పక్షం లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

సీఎం కప్ పోటీల నిర్వహణకు అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



సీఎం కప్ నిర్వహించేందుకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు, పీఈటీలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామా పంచాయతీలలో ఉత్సాహవంతులైన క్రీడాకారుల నుండి సీఎం కప్ క్రీడలలో పాల్గొనుటకు http://cmcup2024.telangana.gov.in పోర్టల్ లో అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగా సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. లే దంటే సంబంధిత గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి వివరాలు అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులతో ఈ నెల 7, 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో పెద్దంపేట, రాపల్లి కోట, బెగులూరు, ఎనకపల్లి, అంబటిపల్లి, సూరారం గ్రామ పంచాయతీలకు చెందిన క్రీడాకారులను సూరారంలో, బ్రాహ్మణపల్లి, ఎడపల్లి, కుదురుపల్లి బొమ్మపూర్, ఎలికేశ్వరం, , మహాదేవపూర్ గ్రామపంచాయతీలకు చెందిన క్రీడాకారులు మహాదేవపూర్‌లో, కాలేశ్వరం, పలుగుల అన్నారం మద్దులపల్లి, మెట్పల్లి, చంద్రుపల్లి గ్రామపంచాయతీల క్రీడాకారులకు కాలేశ్వరంలో క్రీడలు నిర్వహిస్తారని అన్నారు. గెలుపొందిన అభ్యర్థులతో ఈనెల 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ కాంప్లెక్స్, మహాదేవపూర్‌లో క్రీడా పోటీలు నిర్వహిస్తారన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు ఎంపిక చేస్తారని అన్నారు. క్రీడాకారులనుండి అభ్యర్థనలను స్వీకరించి సీఎం కప్‌లో క్రీడాకారులు పాల్గొనేటట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశిం చారు. మహాదేవపూర్ ఎంఈఓ ప్రకాష్ బాబు మరియు పీఈటీలు, పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుని కలిసిన యూత్ కాంగ్రెస్ నూతన నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం ధన్వాడ గ్రామంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన చీమల సందీప్, కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన చీటురీ మహేష్‌గౌడ్, మహాదేవపూర్ మండలం నుండి పరిచవేని నగేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజా పాలన పరిశుభ్రత

నవతెలంగాణ టేకుమట్ల

ప్రజాపాలన ప్రజా విజయోత్సవల్లలో భాగంగా మిషన్ భగీరథ శాఖ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. టేకుమట్ల మండలంలోని అరేపల్లి మరియు పెద్దంపల్లి టేకుమట్ల గ్రామాలలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఏస్ హరీష్ కుమార్ పాల్గొన్నారు. గ్రామాలలోనీ పంచాయతీ సిబ్బందితో %శీప్తంతీ% పరిసరాలు శుభ్రం ,క్లోరినేషన్ చేయడం, ఓపెన్ వెల్స్ క్లోరినేషన్ మరియు రెసిడ్యువల్ క్లోరిన్ టెస్ట్ చేయటం లాంటి కార్యక్రమాలు చేపట్టారు.

అక్రమ అరెస్టులకు భయపడేదే లేదు

బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న

నవతెలంగాణ - ములుగు

పేరుకే ప్రజాపాలన అని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాచరిక పాలన కొనసాగిస్తుందనిబీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలపై దౌర్జన్యంగా కేసులు పెట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మాజీ మంత్రి హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు చేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు.

సాయిబాబా ఆలయంలో 15వ వార్షికోత్సవం

నవ తెలంగాణ గణపురం

గణపురం మండల కేంద్రంలో ఈనెల 7న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో 15వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పద్మ దంపతులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమం అనంతరం దేవాదాయ చైర్మన్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ప్రజలు హాజరు కావాలన్నారు.

జూనియర్ కాలేజీ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణఆదిత్యకు హైదరాబాద్ కార్యాలయంలో గురువారం ఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి వినతిపత్రాన్ని అందజేశారు. కళాశాలలో బోధకులు లేక విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. నూతన భవనం మంజూరు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరిస్తానని హామీ నిచ్చినట్లు తెలిపారు.